ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 10, జూన్ 2025 | 16 పేజీలు




# నామినేటెడ్ పోస్టులన్నీ.. ఈ నెలాఖరుకల్లా భర్తీ

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న కార్పొరేషన్ లతో పాటు నామినేటెడ్ పోస్టులన్నింటిని ఈనెలాఖరు నాటికి భర్తీ చేస్తామని,అలాగే రెండూ నెలల్లో కాంగ్రెస్ పార్టీని గుజరాత్ తరహా లో పునర్ వ్యవికరిస్తామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.ఖమ్మంలోని వివిధ కార్యక్రమాల్లో సోమవారం డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్,పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి పాల్గొన్నారు. సాయంత్రం ఖమ్మంలోని డీసీసీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ కార్యకర్తలు అణచివేత కు గురయ్యారని అనేకమంది పై అక్రమ కేసులు పెట్టి జైళ్లపాలు చేశారని కార్యకర్తల పోరాటం ఫలితంగానే అధికారంలోకి వచ్చామని పదేళ్లు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో కొనసాగుతోందని తేల్చి చెప్పారు.

ఇప్పటికే నామినేటెడ్ పోస్టుల భర్తీ ఆలస్యం అయ్యిందని ఆయన వివరించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల వలె పని చేసి బిఆర్ఎస్ పార్టీని మట్టి కరిపించాలని పిలుపునిచ్చారు.మళ్ళీ అధికారం కాంగ్రెసు దేనని 90 కిపైగా అసెంబ్లీ స్థానాల్లో గెలుపొందుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 10 నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు గాంధీ భవన్ తలుపు తట్టి తమ సమస్యలు నేరుగా విన్నవించుకోవచ్చని స్పష్టం చేశారు. అక్కడ సమస్యల పరిష్కారం కోసం పార్టీ



2 లో..

**రెండు నెలల్లో కాంగ్రెస్ పార్టీని పునర్ వ్యవస్థీకరిస్తాం**

**రాష్ట్రాన్ని లూటీ చేసి ఫామ్ హౌస్‌కు పలయనం**

**పీసీసీ చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

# మావోయిస్టులు అమర్చిన ఐఈడీ పేలి ఏఎస్పీ మృతి



**ధృవీకరించిన సుక్మా జిల్లా ఎస్పీ**

**పోలీసు శాఖలో తీవ్ర విషాదఛాయలు**

చర్ల, ప్రభాతవార్త : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో గల కొంటా - ఎర్రబోరా రహదారిలోని డోంద్రా సమీపంలో జరిగిన ఐఈడీ పేలుడులో సుక్మా జిల్లా కొంటా డివిజన్ అదనపు పోలీసు సూపరింటెండెంట్ ఆకాష్

2వ పేజీలో...







# క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసే వారికి ఎప్పటికైనా ప్రత్యేక గుర్తింపు, గౌరవం



2వ పేజీలో...

- పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డును అందుకున్న త్రీ టౌన్ సీఐ
- ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు


కొత్తగూడెం క్రైం, జూన్ 9 - ప్రభాతవార్త: "కనిపించే మూడు సింహాలు చట్టానికి... న్యాయానికి... దర్మానికి ప్రతీకలైతే... కనపడని ఆ నాలుగో సింహమే పోలీస్... అలాంటి పోలీస్ శాఖలో పనిచేయడం అంటే ఆశామాషి కాదనే చెప్పాలి. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు పూర్తిగా నిమగ్నమవుతారు. ఎక్కడా ఎలాంటి

# రాష్ట్రంలో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పోస్టులన్నీ ఈనెలాఖరు కల్లా భర్తీ

(మొదటి పేజీ తరువాయి..)

దేశవ్యాప్తంగా సర్వే జరపాలని ఆలోచన వచ్చిందని అన్నారు.కులగణన లో రాష్ట్రంలో 1కోటి 15 లక్షల కుటుంబాలు ఉన్నట్లు నిర్ధారణ అయ్యిందని...మరో 15 లక్షల కుటుంబాలు కొత్త రేషన్ కార్డు లకు దరఖాస్తు చేసుకున్నారని కోటి కుటుంబాలకు 13,500 ల కోట్లు ఖర్చు చేసి సన్నబియ్యం ఇస్తున్న చరిత్ర దేశంలోని ఏ ప్రభుత్వానికి లేదని చెప్పారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ లు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీ న్మ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా అవసరాలను ఎజెండాగా, చట్టాలుగా మార్చి పాలన చేస్తున్నామనిసోమవారం బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి రఘునాథపాలెంలో నిర్మించనున్న గౌడ సంఘ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి, ఏర్పాటు చేసిన సభలో పాల్గొనీ జ్యోతి ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారునేడు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం పాలన సాగుతుందని, ప్రజల అవసరాలను ఎజెండాగా, చట్టాలుగా మార్చి పాలన కొనసాగిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.రాష్ట్రంలో ఉన్న వనరులు, సంపద అత్యంత వెనుకబడిన వర్గాల ప్రజలకు దామాషా పద్ధతిలో అందించాలని రాహుల్ గాంధీ ఆలోచన మేరకు మన తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రారంభించి, చిన్న పొరపాటు కూడా జరగకుండా కుల సర్వే అతి తక్కువ సమయంలో విజయవంతంగా పూర్తి చేశామని అన్నారు. రాష్ట్రంలో శాస్త్రీయ బద్దంగా సర్వే చేసి శాసనసభ ద్వారా బలహీన వర్గాల ప్రజలకు స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం చేసి కేంద్రానికి పంపించామని అన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో చివరికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ కూడా చేస్తామని ప్రకటించాల్సిన పరిస్థితి తెలంగాణ ప్రభుత్వం తీసుకొని వచ్చిందని అన్నారు. వనరులు దామాషా పద్ధతిలో పంచే పద్ధతి భవిష్యత్తులో బడ్జెట్లో కేటాయిస్తామని, కేటాయించిన నిధులను నిష్పక్షపాతంగా ఖర్చు చేయడంమంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో నేడు గౌడ సంఘ కమ్యూనిటీ భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాకు సంబంధించిన లోక్ సభ, రాజ్యసభ సభ్యులు, మంత్రులు పొంగులేటి, తుమ్మల చెరో 50 లక్షల రూపాయలు, ఉప ముఖ్యమంత్రి కోటి రూపాయలు గౌడ కమ్యూనిటీ భవనానికి మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. గతంలో పార్లమెంట్ సభ్యునిగా ఉన్నప్పుడు గౌడ హాస్టల్ 6 కోట్ల రూపాయలతో నిర్మించామని, యాదగిరిగుట్ట దగ్గర 60 గదులతో గౌడ భవన్ ట్రస్ట్ నిర్మించిందని తెలిపారు. వేములవాడ ఆలయ సమీపంలో 45 రూములతో సత్రం నిర్మిస్తున్నామని, జోగులాంబ, కొమురవెల్లి ఆలయాల వద్ద స్థల సేకరణ జరుగుతుందని మంత్రి తెలిపారు. భద్రాచలం ఆలయం వద్ద కూడా గౌడ సత్రం నిర్మించేందుకు సహకరించాలని కోరారు.





కులవృత్తిని కాపాడుకోవడంతో పాటు పిల్లలను చదువు వైపు కూడా ప్రోత్సహించాలని, విద్య తోటే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. తాటి చెట్లు ఎక్కేవారి ప్రాణాల రక్షణ కల్పించేందుకు కాటమయ్య రక్షక కిట్ లనుపంపిణీ చేశామని మంత్రి గుర్తు చేశారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఆదాయం సమకూర్చే తాటి, ఈత, ఖర్జూర మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రస్తుత సీజన్ లో 40 లక్షల ఈత మొక్కలు,5 లక్షల తాటి మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉన్నాయని వీటిని ప్రతి ఊరిలో ప్రభుత్వ స్థలంలో కాలువల వెంబడి పెద్ద ఎత్తున నాటాలని, నాటిన ప్రతి మొక్క సంరక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సామాజిక న్యాయం కల్పించే దిశగా ప్రజా పాలన జరుగుతుందని అన్నారు. కుల గణన జరిగిన తర్వాత మంత్రివర్గ విస్తరణ లో వెనుకబడిన వర్గాల వారికి అవకాశం దక్కిందని మంత్రి తెలిపారు. మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..గౌడ కమ్యూనిటీ భవన నిర్మాణం కార్యక్రమంలో తనను భాగస్వామ్యం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. గౌడ కమ్యూనిటీ భవనానికి పార్లమెంట్ సభ్యునిగా ఉన్నప్పుడు 10 లక్షలు ఇస్తానని మాట ఇచ్చానని, ఇప్పుడు ఐదు రెట్లు ఇవ్వమని కోరారని, తప్పకుండా అవసరమైతే అధికంగా కూడా తన తరఫున కేటాయించి పూర్తి చేసే బాధ్యత తీసుకుంటున్నట్లు మంత్రి ప్రకటించారు.ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. మనం పుట్టిన కులాన్ని గౌరవించుకొంటు, ఇతర కులాలను ఎప్పుడు కించపరిచే విధంగా ప్రవర్తించడానికి వీలు లేదని అన్నారు. పేద ప్రజలకు ఉపయోగపడే గౌడ సంఘ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నేడు నాంది పలకడం సంతోషంగా ఉందని అన్నారు.హైదరాబాద్ లో ఉన్న కొన్ని ఫంక్షన్ హాల్ లో వేడుకలు చూస్తే ఆశ్చర్యంగా ఉంటుందని, కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేసి వివాహ వేడుకలు జరుపుతున్నారని, పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో వివాహం వంటి శుభకార్యాలు నిర్వహించుకునేందుకు వేదికగా ఉండేలా కమ్యూనిటీ హాల్స్ రాబోయే తరాలకు ఉపయోగ పడుతుందని అన్నారు.హిమాయత్ నగర్ లో ఉన్న గౌడ సంఘ భవనం నిర్మిస్తే నేడు మనకు ఉపయోగ పడుతుందని, అదేవిధంగా మనం నిర్మించే భవనం భవిష్యత్తు తరాలకు ఉపయోగ పడాలని అన్నారు. కులవృత్తులు అంతరించి పోకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. గౌడ వృత్తి చాలా కఠినమైన వృత్తి అని, ప్రతి రోజు సాహసోపేతంగా కుల వృత్తి నిర్వహిస్తారని తెలిపారు. మైక్రో సాఫ్ట్ సంచాలకులతో చర్చసందర్భంగా ఆయన ఇప్పటికీ వడ్రంగి పని చేస్తున్నారని తెలుసుకున్నానని, మనం ఉన్నత చదువులు చదివినప్పటికీ కులవృత్తిని నిరక్ష్యం చేయాల్సిన అవసరం లేదని అన్నారు. ఎంతమంది జనాభా ఉంటే అంత ఫలాలు అందాలనే రాహుల్ గాంధీ నినాదం మేరకు రాష్ట్రంలో కుల సర్వే పరిపూర్ణంగా నిర్వహించామని అన్నారు. శాస్త్రీయ బద్దంగా ఎక్కడా లొసుగులు లేకుండా కుల సర్వే చేశామని అన్నారు . మన కుల సర్వే దేశానికి ఆదర్శంగా నిలిచిందని చివరికి ప్రధానమంత్రి కూడా ముందుకు వచ్చి కులగనను చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. బీసీలు రాజకీయంగా ఎదిగేందుకు 42 శాతం రిజర్వేషన్ కల్పించామని అన్నారు. గత పాలకులు పేదల సంక్షేమం విస్మరించారని, ప్రజా ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం, మహిళలకు ఉచిత ప్రయాణం వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, వెనుకబడిన కులాలను అన్ని వర్గాల ప్రజలను ఆదుకోవాలని లక్ష్యంతో పాలన సాగిస్తున్నామని అన్నారు. రాబోయే సంవత్సరం నాటికి గౌడ కులస్తులు కమ్యూనిటీ భవనం నిర్మాణం పూర్తిచేసే బాధ్యత డిప్యూటీ ముఖ్యమంత్రి, ఖమ్మం జిల్లా మంత్రులపై ఉంటుందని అన్నారు.సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ.. బీసీ వర్గాలకు పాలనలో సముచిత స్థానం కల్పించామని అన్నారు. రాబోయే రోజులలో బీసీలకు ప్రాతినిధ్యం కల్పించాలనే లక్ష్యంతో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో నూతన చట్టం ప్రవేశ పెట్టామని అన్నారు. గౌడ సోదరులకు కల్లు తీసే సమయంలో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు కాటమయ్య రక్షక కిట్లను పంపిణీ చేశామని అన్నారు.వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ,..గౌడ సంఘం సొసైటీలను తమ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేశామని అన్నారు. రాజకీయంగా బీసీలు ఎదిగేందుకు ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు కల్పించిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హ్యాండిక్రాఫ్ట్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ న్మనారాయణ, తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు నెహ్రూ గౌడ్ వత్సవాయి రవి బండి నాగేశ్వరరావు బోయినపల్లి లక్ష్మణ్ గౌడ్ జిల్లా గౌడ సంఘం నాయకులు గౌడ సంఘం నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మావోలు అమర్చిన ఐఈడీ పేలి ఏఎస్పీ మృతి

(మొదటి పేజీ తరువాయి..)

రావు గిర్పుంజే సోమవారం ఉదయం అమరులయ్యారు. ఈ ఘటనను సుక్మా జిల్లా ఎస్పీ ధృవీకరించారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం ... అదనపు ఎస్పీ ఆకాష్ రావు, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కొంటా భాను ప్రతాప్ చంద్రకర్, ఇన్‌స్పెక్టర్ సోనాల్ గవ్లా, ఇతర జవాన్లు ఆ ప్రాంతంలో నక్సలైట్లు వాహనాన్ని తగలబెట్టిన సంఘటనను దర్యాప్తు చేయడానికి పాదచారుల గస్తీ విధుల్లో ఉన్నారు. సెర్చ్ ఆపరేషన్ సమయంలో, ఒక ఐఈడీ పేలి ఆకాష్ రావు గిర్పుంజే (అదనపు ఎస్పీ కొంటా), భానుప్రతాప్ చంద్రకర్ (సబ్‌డివిజనల్ పోలీస్ ఆఫీసర్, కొంటా) మరియు ఇన్‌స్పెక్టర్ సోనాల్ గవ్లా (స్టేషన్ ఇన్‌ఛార్జ్, కొంటా) గాయపడ్డారు.గాయపడిన వారందరినీ ప్రాథమిక చికిత్స కోసం కొంటా ఆసుపత్రికి తరలించారు. ఆకాష్ రావు గిర్పుంజే ఐఈడీ ప్రత్యక్ష ప్రభావంతో తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స సమయంలో ఆకాష్ రావు తుది శ్వాస విడిచారు.ఆకాష్ రావు గిర్పుంజే (42) రాయ్‌పూర్ జిల్లా నివాసి మరియు 2013 బ్యాచ్‌కు చెందిన డైరెక్ట్ రిక్రూట్ డీఎస్పీ. ఆయన 2024 సంవత్సరం నుండి కొంటాలో అదనపు పోలీసు సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. మన్పూర్‌మోహ్లా మరియు సుక్మా వంటి ఎల్‌డబ్ల్యూఈ ప్రభావిత ప్రాంతాలలో పనిచేసిన ఛత్తీస్‌గఢ్ పోలీసులలో ఆయన అత్యంత ధైర్యవంతులైన యోధులలో ఒకరు. గాయపడిన ఇతర అధికారులైన భానుప్రతాప్ చంద్రకర్ (సబ్‌డివిజనల్ పోలీస్ ఆఫీసర్, కొంటా),ఇన్‌స్పెక్టర్ సోనాల్ గవ్లా (స్టేషన్ ఇన్‌ఛార్జ్, కొంటా) ప్రస్తుతం ప్రమాదం నుండి బయటపడ్డారు. మెరుగైన చికిత్స కోసం వారిని విమానంలో ఉన్నత వైద్య కేంద్రానికి తరలిస్తున్నారు. ఆకాశ్ రావు గిర్పుంజే భౌతికకాయాన్ని అంత్యక్రియలు, గౌరవ వందన కోసం రాయ్‌పూర్‌కు తరలించారు.ఈ దుఃఖ సమయంలో ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, పోలీసు ప్రధాన కార్యాలయం, అన్ని పౌరులు మరియు పోలీసు కుటుంబం అమరవీరుడు ఆకాశ్ రావు గిర్పుంజే కుటుంబానికి అండగా నిలుస్తున్నాయని ఎస్పీ పేర్కొన్నారు. ఆయన త్యాగం సీపీఐ (మావోయిస్ట్) వంటి క్రూరమైన, కుట్రపూరిత సంస్థను పూర్తిగా నాశనం చేయాలనే నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుందని వ్యాఖ్యానించారు.

# క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసే వారికి ఎప్పటికైనా ప్రత్యేక గుర్తింపు, గౌరవం

(మొదటి పేజీ తరువాయి..)



సంఘటనలు జరిగినా వెంటనే అక్కడికి వెళ్లి ఇన్విస్టిగేషన్ చేసి ఆ సంఘటనను చేదించి అసలు దోషులను కటకటలా పాలు చేసేంత వరకు పోలీసులు అలుపు లేకుండా పనిచేస్తారు. తమ మెదడుకు మరింత పదును పెట్టి అసలు సంఘటన జరగడానికి కారణాలను కూడా వెలికితీయడంతో పోలీసులు సిద్దహస్తులు. అలా పోలీస్ శాఖలో క్రమశిక్షణ, నిబద్దతతో పనిచేసే వారికి ఎప్పటికైనా ప్రత్యేక గుర్తింపు, గౌరవం దక్కుతుందని నిరూపించారు కొత్తగూడెం త్రీటౌన్ సీఐ శివప్రసాద్. వృత్తిపట్ల అంకితభావం, విధినిర్వహణలో తనదైన రీతిలో అందరినీ కలుపుకుంటూ ముందుకు సాగుతున్నారు. తాను పనిచేసే చోట ప్రతీ ఒక్కరితో సత్సంబంధాలు కలిగి ఉంటారు. అదే విధంగా మావోయిస్టు ప్రభావిత సమర్ధవంతంగా విధులు నిర్వర్తించినందుకు గాను ఆయనకు అరుదైన గౌరవం దక్కింది. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డును అందుకొని జిల్లా ఖ్యాతిని మరింత ఇనుమడింపజేశారు.

**– ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

జూన్ 2వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ నందు జరిగిన తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలలో భాగంగా గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డును అందుకున్న కొత్తగూడెం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ గారిని ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు తమ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించినందుకుగాను ఇన్స్పెక్టర్ శివప్రసాద్ ఈ అవార్డును దక్కించుకోవడం జరిగింది.పోలీస్ శాఖలో క్రమశిక్షణ,నిబద్ధతతో పనిచేసే అధికారులు,సిబ్బందికి ఎప్పటికైనా ప్రత్యేక గుర్తింపు,గౌరవం లభిస్తుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ కూడా పాల్గొన్నారు.

# 10 కేజీల బెల్లం, 02 కేజీల పటిక, 05 లీటర్ల నాటుసారా పట్టివేత..



**లక్ష్మీదేవిపల్లి, జూన్ 9 - ప్రభాతవార్త:** 10 కేజీల బెల్లం, 02 కేజీల పటిక, 05 లీటర్ల నాటుసారాతో పాటు బజాజ్ బైక్‌ను, ఇద్దరిని ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్‌చేసిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... నాటుసారా రవాణా చేస్తున్నారన్నసమాచారం మేరకు హేమచంద్రపురం వద్ద వాహన తనిఖీలు నిర్వహించిన కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం ద్విచక్ర వాహనంలో తరలిస్తున్న (10) కేజీల బెల్లం, (02)కేజీల పటిక, (05) లీటర్ల నాటుసారాయి పట్టుకుని ఇద్దరి మీద కేసు నమోదు చేసి వారి వద్ద నుంచి బెల్లం, పటిక, నాటుసారా, వాహనం స్వాధీనం చేసుకున్నట్లు డిటిఎఫ్ ఎస్ ఐ గౌతమ్ తెలిపారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ సిబ్బంది రామకృష్ణ గౌడ్, హాబీబ్ పాషా, గురవయ్య, వెంకట నారాయణ, సుమంత్, శ్రావణి పాల్గొన్నారు.

# పాఠశాలలకు ఉచిత దుస్తులు పుస్తకాలు పంపిణీ

- ప్రతి పాఠశాలకు ఐదు కంప్యూటర్లు, ఒక టీచర్
- ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి బడిబాట
- ఎంఈఓ జయరాజు

**కారేపల్లి జూన్ 9 ప్రభాతవార్త :**



సింగరేణి మండలం లో గల అన్ని ఉన్నత పాఠశాలలకు ఉచిత దుస్తులు పుస్తకాలు పంపిణీ చేశామని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికే బడి బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఏం జయరాజ్ తెలిపారు. మండల కేంద్రమైన కారేపల్లి లో సోమవారం స్వయం సహాయక సంఘాల ద్వారా కుట్టించిన విద్యార్థుల దుస్తులను ఐకెపి ఎపిఎం వెంకటేశ్వర్లు చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూసింగరేణి మండలంలో గల అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మిగిలిన ప్రాథమిక పాఠశాలలకు, ప్రాథమికోన్నత పాఠశాలకు, పాఠశాలు పున ప్రారంభం అయ్యేసరికి ఉచిత దుస్తులను అందజేస్తామని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఏ వన్ అదేవిధంగా ఏ ఎక్స్ ఎల్ ల్యాబ్స్ అనగా( ప్రభుత్వ పాఠశాలలో 50 మంది విద్యార్థుల సంఖ్య దాటిన ప్రతి పాఠశాలలో 5 కంప్యూటర్లు 1 కంప్యూటర్ టీచర్ ని ఇచ్చి కంప్యూటర్ ద్వారా విద్యార్థుల కంప్యూటర్ విద్యను అందిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయటం కోసం బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా ప్రతి ఉపాధ్యాయులు కూడా ప్రతి ఆయా గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు . ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్య పుస్తకాలు నోట్ పుస్తకాలు యూనిఫామ్ మధ్యాహ్న భోజన పథకము ప్రభుత్వం అందజేస్తుందని విద్యార్థులందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలో చేరాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్ కేజీబీవీ పాఠశాల ఎస్ఓ జి ఝాన్సీ సౌజన్య స్ట్రాంగ్ టీచర్ లక్ష్మణ్ , రామకోటి శ్యామలాల్ , ఎంఐఎస్ కోఆర్డినేటర్ మోతిలాల్ , సీఆర్పీలు, ఐకెపి సీసీలు తదితరులు

# అతిగా మద్యం త్రాగి వాహనాలు నడిపిన కేసులలో 80 మందికి జరిమానా

**కొత్తగూడెం లీగల్, జూన్ 9 - ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కోర్టులో 80 మందికి జరిమానా విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెందు రాజమల్లు సోమవారం తీర్పుచెప్పారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్.ఐ తుంగ రాకేష్ ల కథనం ప్రకారం వాహనాలు నడుపుతుండగా పద్నాలుగు (14) మందిని ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా అతను మద్యం తాగినట్టు రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ ముందు వారు నేరం ఒప్పుకొనగా, జరిమానా విధించాగా చెల్లించారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్.ఐ. కె. నరేష్ పర్యవేక్షణలో వాహన తనిఖీ చేయుచుండగా పదిహేను మంది (15) వ్యక్తులు మద్యం త్రాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు.వారికి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశ పెట్టగా మెజిస్ట్రేట్ విచారించగా నేరం ఒప్పుకున్నారు.వెంటనే జరిమానాలు విధించగా, అట్టి జర్మానాలు చెల్లించారు. టూ టౌన్ ఎస్ హెచ్ ఓ ప్రతాప్ వాహన తనిఖీ చేయుచుండగా పన్నెండు (12) మంది ని ఆపి బ్రీత్ ఏనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం త్రాగి వాహనం నడుపుతున్నట్టుగా రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా అతను న్నేర అంగీకరించి జరిమానా చెల్లించారదు. కొత్తగూడెం త్రీ టౌన్ ఎస్ . ఐ. పురుషోత్తం, తమ బృందంతో వాహన తనిఖీ చేస్తున్డగా పదిహేను (15) మందిని ఆపి బ్రీత్ ఏనలైజర్ పరీక్షంచగా మద్యం త్రాగి వాహనము నడిపినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా నేరం అంగీకరించి, జరిమానా చెల్లించారు. లక్ష్మీదేవిపల్లిపల్లి ఎస్సై జి.రమణారెడ్డి తమ బృందంతో వాహన తనిఖీ చేయుచుండగా 12 మంది మీ పరీక్షించగా బ్రీతి ఎనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం సేవించినారని రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా కోర్టులో నేరం ఒప్పుకొని జరిమానా చెల్లించారు. సుజాతనగర్ పగలు పరిధిలో ఎస్హెచ్ఓ రమాదేవి తమ బృందంతో వాహన తనిఖీ చేయుచుండగా పన్నెండు (12) మంది ని బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం సేవించినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా కోర్టులో నేరమును అంగీకరించి, జరిమానా లు చెల్లించారు.

# భూ వివాదంలో ఘర్షణ

- ఇరువురికి గాయాలు, ఖమ్మం తరలింపు

**కారేపల్లి జూన్ 9 ప్రభాతవార్త :**

సింగరేణి మండల పరిధిలోని మంగళ్ తండా గ్రామంలో భూ వివాదానికి సంబంధించి జరిగిన వివాదంలో ఒకే కుటుంబానికి చెందిన బావ, మరిది ఘర్షణ పడ్డారు. ఆ ఘర్షణలో ఇరువురికి తేజావత్ భారతి తేజావత్ నాగేందర్ లకు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్య చికిత్స కోసం ఖమ్మం తరలించారు. మంగళితండాలో పక్క పక్కన పంట చేలు గల ఇద్దరు మధ్య గెట్టు తగాదా విషయమై దాడి చేసిన ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ఇరువురు తీవ్రంగా గాయపడిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మంగళితండాకు చెందిన ఎర్రనాగుల హుస్సేన్, తేజావత్ మోహన్లాల్ కుటుంబాల మధ్య కొంతకాలంగా చేల మధ్య గెట్టు విషయమై తగాదాలు నడుస్తున్నాయి. ఈ విషయమై సోమవారం మంగళితండాలో పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అప్పటికే దాడికి పథకం వేసుకున్న ఎర్రనాగుల హుస్సేన్, అతని కుమారులు నాగరాజు, వీరన్న లు కత్తులు, గొడ్డళ్లకు పంచాయతీకివచ్చి అక్కడ ఉన్న మోహన్లాల్, అతని భార్య భారతి, కుమారుడు నాగేందర్లపై దాడి పాల్పడారు.దీనికి సంబంధించి కారేపల్లి సిఐ తిరుపతి రెడ్డి పర్యవేక్షణలో ఎస్సై బి గోపి కేసు నమోదు చేసి విచారణ నిర్వహిస్తున్నారు.

# పురుగుమందు త్రాగిన వ్యక్తి మృతి

**కారేపల్లి జూన్ 9 ప్రభాతవార్త :**

సింగరేణి మండలం సీతారాపురం కు చెందిన మన్నిడి ఉమాకర్(35) మనస్థాపంతో ఆదివారం పురుగు మందు త్రాగగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం ఉమాకర్ భార్య కొన్నేళ్ల క్రితం మృతి చెందింది. ఒంటరిగా ఉంటున్న మృతుడు మద్యానికి బానిసైనాడు. జీవితంపై విరక్తి చెందిన ఆయన ఆదివారం పురుగు మందు త్రాగాడు. దీనిని గమనించిన కుటుంబ సభ్యులు అతనిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా సోమవారం మృతి చెందాడు. దీనికి సంబంధించి తండ్రి వెంకటనారాయణ ఇచ్చిన పిర్యాదు మేరకు కారేపల్లి ఎస్సై 2 కోడె త్రాచు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో రామచంద్ర రావు బంజర్ కార్యదర్శి మృతి

**పెనుబల్లి, జూన్ 09, ప్రభాతవార్త :**



పెనుబల్లి మండలం రామచంద్ర రావు బంజర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి భానోతు సోనాలి సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. స్వగ్రామం కల్లూరు మండలం, లక్ష్మాతండా నుండి విధి నిర్వహణకు రామచంద్రరావు బంజర్ స్కూటీ పై వస్తుండగా వియం. బంజర్ గ్రామంలో ఖమ్మం రోడ్డు లోని ప్రాథమిక పాఠశాల ఎదురుగా పైపులు లోడుతో వెళుతున్న లారీ ఢీ కొట్టి ఆమె పై నుండి వెళ్లడంతో ఘటనా స్థలంలో దుర్మరణం చెందింది. వియం. బంజర్ పోలీస్ లు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలికి భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వియం. బంజర్ ఎస్ఐ కే వెంకటేష్ దర్యాప్తు చేపట్టారు.

# క్షణికావేశంలో సహచరునిపై దాడి

- అస్సాంకు చెందిన డ్రైవర్ మృతి

**మధిర జూన్ 9 ప్రభాతవార్త :**



క్షణికావేశంలో జరిగిన వివాదం ఒక వ్యక్తి మృతికి కారణమైన సంఘటన ఆదివారం అర్ధరాత్రి మండల పరిధిలోని నిదానపురం శివారు లో ఉన్న మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ కంపెనీ పరిసరాల్లో జరిగింది. ఇందుకు సంబంధించి మధిర రూరల్ సీఐ డి.మధు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మధిర రూరల్ పిఎస్ పరిధిలో గల నిదానపురం క్రాస్ రోడ్ వద్ద మెగా ఇంజనీరింగ్ రోడ్ కన్స్ట్రక్షన్ కంపెనీ నందు పనిచేస్తున్న బయటి రాష్ట్రాల నుంచి (అస్సాంఒరిస్సా) వచ్చిన శిభ అనే ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వ్యక్తి అస్సాం రాష్ట్రానికి చెందిన సుమన్ పాండ్యా అనే వ్యక్తి మధ్య చిన్న వివాదం జరిగింది. ఈ క్రమంలో రాత్రి భోజనం చేసిన తర్వాత శిభా భోజనం చేయగా మిగిలిన అన్నాన్ని మృతుడు సుమన్ పాండ్యా ఉంటున్న బ్యారక్ వద్ద పారపోస్తాడు. దీనిని గమనించిన సుమన్ పాండ్యా ఇలా ఎందుకు చేసావని, ఇంతకుముందు కూడా అనవసరంగా తనతో ఘర్షణకు దిగావని ప్రశ్నించడంతో ఆవేశానికి గురైన నిందితుడు శిభ సమీపంలో ఉన్న ఇనపరాడ్డుతో మంచం పై పడుకొని ఉన్న బలంగా కొట్టడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. దీనిని గుర్తించిన సహచరులు హుటాహుటిన మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే సుమన్ పాండ్యా మృతి చెందాడని వైద్యులు నిర్ధారించడం జరిగినట్లు తెలిపారు. కేవలం క్షణికావేశంలో జరిగిన ఈ సంఘటనతో సహచర మిత్రుడు విగతజీవిగా మారడంతో కంపెనీ పరిసరాల్లో విషాదం నెలకొంది. సంఘటనకు బాధ్యుడైన శి భరాత్రి పరారయ్యాడు. విషయాన్ని తెలుసుకున్న మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి సంఘటన స్థలానికి చేరుకొని సమాచారాన్ని సీఐ మధుకు చేరవేశారు. సోమవారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకున్న సిఐ సంఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు, వివరాలను తెలుసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు, మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు మార్చ్యురీలో ఉంచడం జరిగినట్లు తెలిపారు. సంఘటన జరిగిన తర్వాత పరారైన నిందితుడు శిభాను గంటల వ్యవధిలోనే పట్టుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# బీ.ఎల్.ఓలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి

**-టెలికాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓ) గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఈ నెల 25వ తేదీ లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారులు, అదనపు కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, 1200 లకు పైగా ఓటర్లు ఉన్న చోట కొత్తగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఇదివరకు 1500 వరకు ఓటర్లు ఉంటే ఒక పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశామని, ప్రస్తుతం 1200 లోపు ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు కొత్తగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలతో కూడిన ప్రతిపాదనల జాబితాను ఈ నెల 20వ తేదీ లోపు పంపించాలని కలెక్టర్లకు సూచించారు. అదేవిధంగా అవసరమైన చోట కొత్తగా బూత్ లెవెల్ అధికారులను నియమించాలని, వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా స్థానికులై ఉండాలని, ఒకవేళ అందుబాటులో లేని పక్షంలో అంగన్వాడీ కార్యకర్తలను నియమించవచ్చని తెలిపారు. ఎస్.ఎస్.ఆర్2026 ప్రక్రియ కోసం చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని, ఈ నెల 15 వ తేదీ లోపు తమకు వివరాలు సమర్పించాలని, ఈనెల 25వ తేదీలోపు బిఎల్ఓ లకు గుర్తింపు కార్డులుఅందజేయాలని సీఈవో సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

**బూర్గంపహాడ్, జూన్ 10,(ప్రభాతవార్త):**



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ శాసన సభ్యులు రేగా కాంతారావు పిలుపు మేరకు మండల తహసీల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టి, వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర కాలం నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్కటి అంటే ఒక్కటి కూడా సాగునీరు ప్రాజెక్టు లేవని, తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తరువాత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పినపాక నియోజకవర్గంలోని అశ్వాపురం మండలం అమ్మగారిపల్లిలో సీతారామ ప్రాజెక్ట్ సీతమ్మ సాగర్ ఎత్తిపోతల పథకం నెలకొల్పారని అన్నారు. దాదాపు 90శాతం పనులు పూర్తి చేశారని, అమలు గానీ హామీలను ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం హంగులు ఆర్భాటాలు చెయ్యటం తప్ప, ముగ్గురు మంత్రులు ఉండి ఖమ్మం జిల్లాలకు నీరు తరలిస్తున్నారు తప్ప, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతులకు నీళ్లు ఇవ్వకపోవడం మాత్ర దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మేల్కొని సీతారామ ప్రాజెక్ట్ సాగునీటిని జిల్లాలోని ఐదు నియోజకవర్గాల రైతాంగానికి తక్షణమే అందించాలని రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. అలాగే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచిందని, అధికారంలోకి వచ్చిన 100 రోజులలో ఆరు గ్యారెంటీలను 13 అంశాలను తక్షణమే అమలు చేయవలసిందిగా ప్రజల తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు మేడగం లక్ష్మీ నారాయణరెడ్డి, మాజీ జెడ్పిటిసి భూపల్లి నర్సింహారావు, మాజీ ఎంపీటీసీ జక్కం సర్వేశ్వరరావు, సారపాక పట్టణ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాసరావు, బిఆర్ఎస్టియు జిల్లా అధ్యక్షులు సానికొమ్ము శంకర్ రెడ్డి, జిల్లా నాయకులు బొల్లు సాంబశివరావు, మైనార్టీ అధ్యక్షులు సాధిక్ పాషా, గుల్ మొహ్మద్, ఎస్సీ సెల్ అధ్యక్షులు వరదాసు సాలయ్య, బీసీ సంఘం నాయకులు బెజ్జంకి కనకచారి, చెక్క నర్సింహా రావు, ఏసోబు, కోమటిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, చిన్నప్పరెడ్డి, బాలిరెడ్డి, శనగా అప్పారావు, మేడగం శ్రీను, వాసిరెడ్డి, బానోతు వంశీ, పంగి సురేష్, మేక పున్నం, రాయల నరేంద్ర, కాకాని రాంబాబు, రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ మాఫియాను అరికట్టాలి

**-జిల్లా జేసీకు సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ వినతి**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

ఏజెన్సీ ప్రాంతాలైన చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో ఆర్ఎంపీ వైద్యులు ప్రజల్ని ప్రభుత్వ వైద్యశాలలకు వెళ్ళకుండా ఇంటింటికి తిరిగి వైద్యం చేస్తుంటూ ఉండటం వల్ల ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులకు ఆకర్షితులు అవడం లేదని, ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్ళేలే ప్రేరేపితం చేస్తున్నారని సీపీఐ (ఎం.ఎల్) మాస్‌లైన్ దుమ్ముగూడెం మండల కమిటీ వాపోయారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ (జేసీ)కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి సాయన్న మాట్లాడుతూ .. అర్హత లేని ఆర్ఎంపీల వ్యవస్థను రద్దు చేయాలని, మందులు తీసుకుంటే బిల్లులు ఇవ్వకుండా ఉన్న మెడికల్ షాపులను సీజ్ చేయాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి డిఎం అండ్ హెచ్‌వో పర్యవేక్షించాలని, ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలను బలోపేతం చేయాలని అన్నారు. గ్రామాలలో వైద్య క్యాంపులు గ్రామ గ్రామాన ఏర్పాటు చేయాలని,ఒక్కో పేషెంట్ నుంచి ఇంటికి వచ్చి వైద్యం చేస్తున్నానని పేరుతో 10 నుంచి 20 వేల వరకు వసూలు చేస్తున్నారని, ఇలాంటి వారిని గుర్తించి అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకురాలు కెచ్చల కల్పన, డివిజన్ నాయకులు మునగల శివ ప్రశాంత్, మండల నాయకురాలు సరళ, డివిజన్ నాయకురాలు సుజాత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను రీ సర్వే చేయాలి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



ఇటీవల మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను రీ సర్వే చేయాలని దుమ్ముగూడెం మండలంలోని సుబ్బంపేట గ్రామ మహిళలు సోమవారం పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు దక్కలేదని, ఇండ్లు లేని స్థిరనివాసులకు కేటాయింపు జరగలేదని వాపోయారు. ఇల్లు కున్న వారికి కేటాయించారని ఆరోపించారు. కావున మరలా రీ సర్వే చేసి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో కే.రమాదేవి, ఎస్.రాణి, కే.అన్నపూర్ణ, తదితరులు ఉన్నారు.

# నేడు భద్రాచలంలో భూభారతి చట్టం రెవెన్యూ సదస్సు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి ఆర్వోఆర్ -2025 చట్టం అమలులో భాగంగా నేడు భద్రాచలం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశ హాల్ నందు రెవెన్యూ సదస్సు నిర్వహించబడునని తహసీల్దార్ జగదీశ్వర ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. భూసరిహద్దులు, పేర్లు సవరణలు, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్, అర్హత కలిగిన భూములకు సాదా బైనామా క్రమబద్ధీకరణకు దరఖాస్తులు తీసుకోబడునని, కావున భద్రాచలంలోని రైతులు తమ యొక్క భూములకు సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకాలను, ఇతర రెవెన్యూ సమస్యల పరిష్కారం గ్రామసభకు హాజరై దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.




# తీర్థయాత్రల ప్రియులకు భద్రాచలం ఆర్టీసీ శుభవార్త !

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

పవిత్ర పుణ్యక్షేత్రాలకు తీర్థయాత్రల నిమిత్తం వెళ్ళే యాత్రికులకు భద్రాచలం ఆర్టీసీ శుభవార్త తెలిపింది. ఈ నెల 27వ తేదీ నుండి యాత్రికుల సౌకర్యార్థం భద్రాచలం డిపో నుండి యాదగిరిగుట్ట, స్వర్ణగిరి ఆలయం, వరంగల్ వేయి స్తంభాల గుడి, భద్రకాళి టెంపుల్, రామప్పకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు నడపబడునని ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుపతి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ బస్సు రాత్రి 9 గంటలకు భద్రాచలం నుండి బయలుదేరునని, తిరిగి మరుసటి రోజు రాత్రి 10 గంటలకు భద్రాచలం చేరుకుంటుందని పేర్కొన్నారు. టికెట్ ధర ఒక్కొక్కరికి పెద్దలకు రూ.1500, పిల్లలకు రూ.900 నిర్ణయించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఈ నెల 27 తేదీన అన్నవరం, ద్రాక్షారామం, వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయం, ద్వారకా తిరుమల మరియు మద్ది ఆంజనేయ స్వామి టెంపుల్ పుణ్యక్షేత్రాలకు భద్రాచలం నుండి రాత్రి 9 గంటలకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు నడపబడునని తెలియజేశారు. టికెట్ ధర ఒక్కొక్కరికి పెద్దలకు రూ.1500, పిల్లలకు రూ.900 నిర్ణయించడం జరిగిందన్నారు. పూర్తి వివరాలు కోసం ఫోన్ నెంబర్లు 855867140, 9063414561మరియు 9959225987లను సంప్రదించాలని సూచించారు.

# బ్రిటిష్ దౌర్జన్యాలను ఎదిరించిన వీర యోధుడు బిర్సా ముండా

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**



బిర్సా ముండా 125వ వర్ధంతి కార్యక్రమం సోమవారం ఆదివాసి సంక్షేమ పరిషత్ మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు కుంజా రమాదేవి ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా బిర్సా ముండా చిత్రపటానికి ఘననివాళులు అర్పించిన అనంతరం రమాదేవి మాట్లాడుతూ.. బిర్సా ముండా యొక్క నాయకత్వం, అతి చిన్న వయసులో చేసిన గిరిజన ఉద్యమ సారధ్యన్నీ స్మరించుకున్నారని, 19వ శతాబ్దపు చివరి రోజుల్లో, నేటి బీహార్, ఝార్ఖండ్ ఆటవి ప్రాంతాల్లో, బ్రిటిషు కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించాడని, 22 ఏళ్ల వయసు 1897 లోనే బ్రిటీష్వర్లపై యుద్ధం ప్రకటించి బ్రిటిషర్లను గడగడ లాడించిన యోధుడిని కొనియాడారు. ౧ ప్రతి ఒక్కరూ కూడా ఆదివాసీల కోసం పోరాటం చేసిన యోధులను ఎవరు కూడా మర్చిపోకుండా వారి ఉద్యమాలను స్ఫూర్తిగా తీసుకొని ముందు తరాలకు ఉద్యమ స్ఫూర్తిని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంజుల, కృష్ణవేణి, వేణి, దీపిక, దుర్గారావు, కనక ,కామాక్షి, ఆదిలక్ష్మి, దుర్గ, దేవి, శృతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మంత్రివర్గంలో నలుగురు దళితులకు చోటు కల్పించడం హర్షణీయం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గంలో నలుగురు దళితులకు చోటు కల్పించడం హర్షణీయమని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికు, పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ దుమ్ముగూడెం మండల నాయకుడు మోతుక్కూరు శ్రీకాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీలకు ఒక్క మంత్రి పదవి కేటాయించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలో దళితులకు నాలుగు మంత్రి పదవి కేటాయించి దళితులపై కాంగ్రెస్ పార్టీకు ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకుందని అన్నారు. భవిష్యత్తులో ఎస్సీలకు గుర్తింపు పదవులు కాంగ్రెస్ పార్టీతోనే జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రజాక్షేత్రంలోనైనా... గౌరవ న్యాయ స్థానంలోనైనా కూనంనేనిదే గెలుపు...

## - కొత్తగూడెం పాతడిపో సెంటర్ వద్ద సంబరాలు చేసుకున్న కాంగ్రెస్, సిపిఐ మైనారిటీ నాయకులు

**కొత్తగూడెం టౌన్, జూన్ 9 – ప్రభాతవార్త:**

అంజుమన్ వెల్ఫేర్ సొసైటీ లీడీ. అమీర్ ఖాద్రి ఆధ్వర్యంలో కొత్తగూడెం పాత డిపో వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి పాల్గొని మాట్లాడుతూ... కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుపై నందూలాల్ అగర్వాల్ వేసిన ఎన్నికల పిటీషన్‌ను డిస్మిస్ చేసిన తెలంగాణ రాష్ట్ర హై కోర్టులో ప్రజా నాయకులు కూనంనేని సాంబశివరావుపై ఎన్ని కుట్రలు చేసినా అంతిమ విజయం సాంబశివరావుదే అని అన్నారు. అది ఈరోజు హైకోర్టులో తీర్పే నిదర్శనం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ



నాయకులు ఎండి కరీం పాషా, ఖమర్, ఆబిద్ హుస్సేన్, బాబు జాని ఖాన్, సిరాజ్, తాజ్, అఫ్జల్, ఫైజుద్దీన్, షరీఫ్, జమాల్,మహిళా కార్యకర్తలు, షమీమ్, రమాదేవి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# 'వార్తా' కథనానికి స్పందన...

## - ప్రైవేట్ ఆస్పత్రిని తనిఖీ చేసిన వైద్యాధికారులు

**కొత్తగూడెం టౌన్, జూన్ 9 – ప్రభాతవార్త:**



వైద్యం వికటించి ఇటీవల ఓ వ్యక్తి మరణించిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ప్రైవేట్ ఆస్పత్రుల తీరుతెన్నులు, అసలు అనుమతులు ఉన్నాయా లేవా అంటూ వార్తా దినపత్రికలో ప్రచురితమైన 'వైద్యమో రామచంద్ర' అనే కథనానికి ఎట్టకేలకు వైద్యాధికారులు స్పందించారు. ప్రతికూల వార్తల నివేదిక తర్వాత విద్యానగర్‌కాలనీలో ఉన్న పి.ఎం.




బ్రదర్స్ ఆసుపత్రిలో తనిఖీ నిర్వహించారు. జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డీఎంహెచ్‌వో డాక్టర్ ఎల్. భాస్కర్ సూచనల మేరకు రోగి మరణానికి సంబంధించిన ప్రతికూల వార్తల నివేదికకు ప్రతిస్పందనగా ఈ తనిఖీలు జరిగాయి. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్. జయలక్ష్మి నేతృత్వంలోని తనిఖీ బృందం సుమోటోగా విచారణ నిర్వహించడానికి ఆసుపత్రిని సందర్శించింది. ఆ బృందం ఆస్పత్రిలోని సౌకర్యాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి సంబంధిత వైద్య రికార్డులను ధృవీకరించింది.డాక్టర్ మధువరన్ (ప్రోగ్రామ్ ఆఫీసర్), ఎండీ. ఫైజ్మోహియుద్దీన్ (డిప్యూటీ డెమో), సోమ్లా నాయక్ (సీహెచ్‌వో) సమక్షంలో తనిఖీ నిర్వహించబడింది.తదుపరి అవసరమైన చర్య కోసం డీఎంహెచ్‌వో వివరణాత్మక నివేదిక సమర్పించబడుతుందని వారు తెలిపారు.

# కుట్రపూరిత రాజకీయాలకు చెంపపెట్టు

## - సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా

**కొత్తగూడెం టౌన్, జూన్ 9 – ప్రభాతవార్త:**

కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుపై వేసిన అనర్హత పిటిషన్ గౌరవ హై కోర్ట్ డిస్మిస్ చేయడం కుట్రపూరిత రాజకీయాలకు చెంపపెట్టు లాంటిదని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. అనర్హత పిటిషన్ డిస్మిస్పై సోమవారం అయన స్పందిస్తూ ప్రజల నియోజకవర్గ ప్రజలు ఏకపక్షంగా కూనంనేనిని కోరుకున్నారని, ప్రజాస్వామ్య పద్దతిలో ఎమ్మెల్యేగా గెలిచినా



కూనంనేని అర్హుడు కాదంటూ తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేసేందుకు ప్రయత్నాలు జరిగాయని అన్నారు. ప్రజల అభిష్టానికి బిన్నంగా దొడ్డిదారిన అందలం ఎక్కాలని కుట్ర చేసిన వ్యక్తులకు కోర్టు గట్టి సమాధానం చెప్పిందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అడ్డంకులు తొలగిపోయాయని, భవిష్యత్తులో రెట్టింపు ఉత్సహంతో కూనంనేని ప్రజలకు సేవలందిస్తారని, నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి సాదిస్తుందని స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

**చుంచుపల్లి, జూన్ 9 – ప్రభాతవార్త:**



చుంచుపల్లి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం వినతి పత్రం అందజేసిన నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు బీఆర్ఎస్ జిల్లా నాయకులు సంకుబాపున అనుదీప్, ఎంపీపీ బాధవత్ శాంతి ఆధ్వర్యంలో సోమవారం చుంచుపల్లి, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం తాహసిల్దార్ కార్యాలయం సిబ్బందికి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా జరిగిన ధర్నా కార్యక్రమంలో సంకుబాపున అనుదీప్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రైతాంగానికి సాగునీరు అందించాలనే సంకల్పంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దుమ్ముగూడెం వద్ద సీతారామ ప్రాజెక్టును సుమారు 18 వేల కోట్లతో నిర్మించి 90 శాతం పనులు పూర్తి చేయడం జరిగినదని, ఈయొక్క ప్రాజెక్టు పూర్తి అయితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఖమ్మం జిల్లా, మహబూబాబాద్ జిల్లా, నల్గొండ జిల్లాలోని రైతాంగానికి పుష్కలంగా సాగునీరు అందుతుందని, భద్రాద్రి జిల్లాలో నిర్మించినటువంటి ఈ ప్రాజెక్టు నుండి మిగిలిన జిల్లాలకు సాగునీరు వెళ్లడానికి భద్రాద్రి జిల్లాలోని రైతులు భూములు ఇచ్చారని కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఖమ్మం జిల్లాలోని ముగ్గురికి మంత్రి పదవులు రావడంతో ఈ ముగ్గురు మంత్రులు భద్రాద్రి జిల్లా రైతులకు సాగునీరు ఇవ్వకుండా ఖమ్మం జిల్లాకి తరలించుకుపోతున్నారని ఈ యొక్క సీతారామ ప్రాజెక్టు సాగునీరును భద్రాద్రి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల రైతాంగానికి అందించిన తర్వాతనే మిగిలిన జిల్లాలకు ఇవ్వాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర నిరసనలు తెలియజేస్తామని హెచ్చరిస్తున్నాం. గత ఎన్నికలలో అధికారం చేజిక్కించుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ అలవి కానీ హామీలను 6 గ్యారెంటీలు, 420 హామీలను ప్రజలకు అమలు చేస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి 18 నెలలు దాటిన ఏ ఒక్క హామీ నెరవేర్చకపోవడం కాంగ్రెస్ పార్టీ మోసకారితనానికి నిదర్శనమని 6 గ్యారెంటీలలో ముఖ్యమైన 13 హామీలలో రైతు భరోసా 15 వేలు, రైతు కూలీలకు 12 వేలు, వృద్ధులకు 4 వేల పెన్షన్, ఆరోగ్యశ్రీ 10 లక్షలు, ఇల్లు లేని వారికి ఇంటి స్థలము మరియు ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షలు, ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం, మహిళలకు 2500 మహాలక్ష్మి పథకము, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఇవన్నీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలో అమలు చేస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి 18 నెలలు దాటిన హామీలను అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను మోసం చేసినటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తక్షణమే పై హామీలను అమలు చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం ధర్నాలు చేస్తూ, నిరసనలు తెలుపుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ హామీలు అమలు చేసే వరకు పోరాటాలు చేస్తామని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు తొగరు రాజశేఖర్,పవన్ నాయక్ ప్రతాప్, రాజేష్, బొమ్మిడి శ్రీకాంత్, ముత్యాల రాజేష్, సదా మోహన్, మూడు జయరాం మందుల జయరాజ్, తేలిక శివ ,కనుకుంట్ల రవి, దీపక్, కన్ని, ఓం ప్రకాష్, గుమ్మడి సాగర్ మాజీ సర్పంచ్ పవన్ఠ రవితేజ,జాహిద్, హైమద్, షోయబ్, మనోహర్, శేఖర్, నవీన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ధర్మాసనం ధర్మమే చెప్పింది

## - సీపీఐ శ్రేణుల సంబురాలు

**చుంచుపల్లి, జూన్ 9 – ప్రభాతవార్త:**



కొత్తగూడెం స్థానిక శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావు పై ఎన్నికల్లో దాఖలు చేసిన అఫిడవిట్లో తప్పులు ఉన్నాయని కొత్తగూడెం నియోజకవర్గం లోని ఒక వ్యాపారస్తుడితో కొందరు కుట్ర దారులు కూనంనేని గెలుపును జీర్ణించు కోలేనివారు వేసిన ఎన్నికల పిటిషన్ తెలంగాణ హైకోర్టు సోమవారం డిస్మిస్ చేసింది. ఈ నేపథ్యంలో సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని రుద్రంపూర్ లో సిపిఐ పార్టీ సెక్రెటరీ తోటరాజు ఆధ్వర్యంలో బాణా సంచాన్ని కాల్చి, ఒకరికొకరు సీట్లు పంచుకొని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఏనాటికైనా ధర్మం అనేది ఒకటి ఉంటుందని అధర్మం ఎన్ని ఎత్తులు వేసిన దానిని ధర్మం చిత్తు చేస్తుందని ఈ తీర్పు దానికి నిదర్శనం అని ఆయన అన్నారు, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రజాస్వామ్య ప్రజాక్షేత్రంలో ప్రజల ఆశీస్సులతో గెలుపొందడమే కాకుండా ఆ ప్రజల దీవెనలతో అత్యున్నతమైన ధర్మస్థానం లో కూడా తాను విజయాన్ని సాధించాలని ఆయన అన్నారు. గెలుపోటములు సహజమని కానీ దానిని ఛాలెంజ్గా తీసుకొని పనిచేయాలని తప్ప ఇలా కోర్టులో కేసులు అంటూ సమయం వృధా చేసుకోవద్దని అన్నారు ఈ కార్యక్రమంలోజిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, బ్రాంచ్ కార్యదర్శి వట్టి కొండ మల్లికార్జున రావు , జిల్లా సమితి సభ్యులు గ నగళ్ల వీరస్వామి, యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కత్తెర్ల రాములు , రుద్రంపూర్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఎన్ డి జోసఫ్, బోక్క సత్యనారాయణ , అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

## - జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

**కొత్తగూడెం లీగల్, జూన్ 9 – ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్ లో జూన్ 14 వ తారీకు జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్, కార్యదర్శి ఎం.రాజేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, సివిల్ కేసులు, చీటింగ్ కేసులు, చిట్ పన్డ్ కేసులు , భూతగాదాలు కు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు, ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, కుటుంబ తగాదాలు, బ్యాంకు లావాదేవీల కేసులు, టెలిఫోన్ బకాయిల కేసులు, కొట్టుకున్న కేసులు, సైబర్ క్రైమ్ కేసులు, చిట్ ఫండ్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ధరణి పోర్టల్ నుండి రైతులను ఆదుకునేందుకే భూభారతి...

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, జూన్ 9 – ప్రభాతవార్త:**

గత ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఇబ్బందులకు గురి చేసిందని అప్పుడు రూపొందించిన ధరణి పోర్టల్ వలన రైతులు ఎంతో విలపించారని, రైతులను ఆదుకునేందుకే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి పోర్టల్‌ను రూపొందించి రైతులను ఆదుకుంటుందని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో రైతు సదస్సులు నిర్వహణలో భాగంగా సోమవారం పాల్వంచ మండలం పరిధిలోని పాండురంగాపురం గ్రామంలో రైతు వేదిక వద్ద రైతు సదస్సు నిర్వహించారు. గ్రామ రైతులు తమ భూ సమస్యలను రెవిన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు, రైతు సదస్సులో కొత్వాల పాల్గొని దరఖాస్తు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అపరిస్కృతంగా ఉన్న భూ సమస్యలను పరిరక్షించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించింది అన్నారు. రైతుల భూ సమస్యల పరిష్కారమే కాంగ్రెస్



ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతులు తమ భూ సమస్యలను రైతు సదస్సులలో అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ ధారా ప్రసాద్, పట్టణ రెవెన్యూ అధికారి ఎస్ రవికుమార్ రెడ్డి, మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కలగట్ల నాగిరెడ్డి, అడ్వకేట్ పిట్టల రాము, లింగం శ్రీను, మార్గం అంకయ్య, గంగిరెడ్డి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టైక్వాండో గ్రూప్ బెల్ట్ గ్రేడింగ్ పరీక్ష

**పాల్వంచ టౌన్, జూన్ 9 – ప్రభాతవార్త:**

పాల్వంచలోని రాహుల్ గాంధీ నగర్ టైక్వాండో పిల్లలకు బెల్ట్ పరీక్ష నిర్వహించారు. వారు బెల్ట్ పరీక్షలను నిర్వహించడానికి కరాటే మాస్టర్ ఇనిగాల మొగిలిని ఆహ్వానించారు. అసోసియేషన్ వ్యవస్థాపకుడు జె. మరియమ్మ మాస్టర్ ఆధ్వర్యంలో చీఫ్ ఎగ్జామినర్ ఆధ్వర్యంలో వారియర్స్ షోతో టైక్వాండో అసోసియేషన్లు జరిగాయి. బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో పాఠశాల, కళాశాల విద్యార్థులు పాల్గొని వివిధ విభాగాలలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి బెల్ట్ సర్టిఫికెట్లు సాధించారు. వ్యవస్థాపకులు సీనియర్ టైక్వాండో మాస్టర్స్ జె.మరియమ్మ, ఇ.మొగిలి మాస్టర్, జె.రాము మాస్టర్, వై.ఉష మరియు క్లీన్ రోస్ మాస్టర్.జి.శైలు ప్రియ, జి.సంజయ్ రుషి, బి.దివ్య



తేజ, ఐ.తేజస్విత, బి పునీత్, వి.తరుణ్, కె.శివకార్తిక.ఎల్లో బెల్ట్‌ను పొందినవారు: బి.అక్షయ్, కె.లోహిత, వి.వర్షిణి, బి.ఉదయ్.గ్రీన్ బెల్ట్‌ను పొందినవారు: ఎం.అమృత వర్షిణి, ఎం.భవిష్ చంద్ర, ఎం.భవిగ్న్య, కె.ప్రణ్వీ, ఎం.మిధున్‌రాజ్ .మాస్టర్స్ అభినందించారు.

## గడువు తేదీని మరో పది రోజులు పొడిగించాలి

**పాల్వంచ టౌన్, జూన్ 9 – ప్రభాతవార్త:**

కొత్తగూడెం నగరపాలక సంస్థ ప్రకటించిన డివిజన్ల ప్రకటన పై స్థానిక కాంగ్రెస్ నాయకుల అభ్యర్ధన మేరకు సూచనలు, అభ్యంతరాలు తెలియచేయు గడువు తేదీని మరో పదిరోజులు పొగిడించాలని నాయకులు కోరారు. ఈ నేపద్యంలో భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య ఆదేశాల మేరకు మున్సిపల్ కమీషనర్ సుజాతకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కర్, షేక్ సైదులు,



భువన సుందర రెడ్డి, కాపర్తి వెంకటా చారి తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్ట్ నీళ్లు భద్రాద్రి జిల్లాకు ఇవ్వాలి: బిఆర్ఎస్

**- రెవిన్యూ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ నేతలు నిరసన**

**- ఆరు గ్యారెంటీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి**

**చంద్రుగొండ ప్రభాతవార్త :**

భద్రాద్రి జిల్లా రైతులకు నీళ్ల అందించేందుకు నిర్మించబడిన సీతారామ ప్రాజెక్ట్ నీళ్లను వెంటనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు అందించాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తూ సోమవారం చంద్రుగొండ రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్రం ఏర్పాటు నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్కటంటే ఒక్కటి కూడా సాగునీటి ప్రాజెక్టులు లేవని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లోని అశ్వాపురం మండలం అమ్మగారి పల్లి వద్ద సీతారామ ప్రాజెక్టు సీతమ్మ సాగర్ ఎత్తిపోతల పథకాన్ని నెలకొలిపారన్నారు. దాదాపు గత ప్రభుత్వంలో 90 శాతం పనులు పూర్తయ్యాయని కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు నీళ్లను భద్రాద్రి జిల్లా ప్రజలకు కాకుండా ఖమ్మం జిల్లాకు తరలించకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఖమ్మం జిల్లాకు సాగునీరు ఇవ్వడం సమంజసమే కానీ భద్రాద్రి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల రైతులకు ఇవ్వకుండా తీసుకెళ్లటం దుర్మార్గమన్నారు.



ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి భద్రాద్రి జిల్లా ప్రజలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినట్టుగా 6 గ్యారెంటీలను అమలు కావట్లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్నా కూడా ఇప్పటివరకు హామీలను అమలు చేయలేదని వెంటనే రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు మేడా మోహన్ రావు, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ నరుకుల్లా



సత్యనారాయణ, గానుగపాడు సొసైటీ డైరెక్టర్ మండల ఉపాధ్యక్షులు ఉన్నం నాగరాజు, మండల నాయకులు సత్తి నాగేశ్వరరావు, చిన పిచ్చయ్య, గాదె లింగయ్య, నరుకుల్ల వాసు, చీదెళ్ళ పవన్ కుమార్, సూరా వెంకటేశ్వర్లు, నరుకుల్ల అప్పాజీ, పాండ్ల అంజన్ రావు, కేలోతు శ్రీనివాస్ నాయక్, భూపతి రమేష్ భూపతి శ్రీనివాస్, బడికల శ్రావణ్ కుమార్, ప్రవీణ్ ప్రకాష్, పోషం హనుమంతరావు, ఎస్డి యాకూబ్, ఎస్.కె బాదుషా, కడియాల హుస్సేన్, జంపుల రాంబాబు, బీరకాయల వెంకటేశ్వర్లు, ఆది మల్ల సత్యం, తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

**పాల్వంచ టౌన్, జూన్ 9 – ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి వనమా వెంకటేశ్వరరావు గార్ల పిలుపుమేరకు పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, పాల్వంచ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, జిల్లా మహిళా నాయకురాలు కాలేరు సింధు తపస్విల ఆధ్వర్యంలో సోమవారం పాల్వంచ పట్టణ, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం తాహసిల్దార్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా జరిగిన ధర్నా కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్టం వచ్చిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రైతాంగానికి సాగునీరు అందించాలనే సంకల్పంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దుమ్ముగూడెం వద్ద సీతారామ ప్రాజెక్టును సుమారు 18 వేల కోట్లతో నిర్మించి 90 శాతం పనులు పూర్తి చేయడం జరిగినదని, ఈయొక్క ప్రాజెక్టు పూర్తి అయితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఖమ్మం జిల్లా, మహబూబాబాద్ జిల్లా, నల్గొండ జిల్లాలోని రైతాంగానికి పుష్కలంగా సాగునీరు అందుతుందని, భద్రాద్రి జిల్లాలో నిర్మించినటువంటి ఈ ప్రాజెక్టు నుండి మిగిలిన జిల్లాలకు సాగునీరు వెళ్లడానికి భద్రాద్రి జిల్లాలోని రైతులు భూములు ఇచ్చారని కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఖమ్మం జిల్లాలోని ముగ్గురికి మంత్రి పదవులు రావడంతో ఈ ముగ్గురు మంత్రులు భద్రాద్రి జిల్లా రైతులకు సాగునీరు ఇవ్వకుండా ఖమ్మం జిల్లాకి తరలించుకుపోతున్నారని ఈ యొక్క సీతారామ ప్రాజెక్టు సాగునీరును భద్రాద్రి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల రైతాంగానికి అందించిన తర్వాతనే మిగిలిన జిల్లాలకు ఇవ్వాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర నిరసనలు తెలియజేస్తామని హెచ్చరిస్తున్నాం. గత ఎన్నికలలో అధికారం చేజిక్కించుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ అలవి కానీ హామీలను 6 గ్యారెంటీలు, 420 హామీలను ప్రజలకు అమలు చేస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి 18 నెలలు దాటిన ఏ ఒక్క హామీ నెరవేర్చకపోవడం కాంగ్రెస్ పార్టీ మోసకారితనానికి నిదర్శనమని 6 గ్యారెంటీలలో ముఖ్యమైన 13 హామీలలో రైతు భరోసా 15 వేలు, రైతు కూలీలకు 12 వేలు, వృద్ధులకు 4 వేల పెన్షన్, ఆరోగ్యశ్రీ 10 లక్షలు, ఇల్లు లేని వారికి ఇంటి స్థలము మరియు ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షలు, ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం, మహిళలకు 2500 మహాలక్ష్మీ పథకము, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఇవన్నీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలో అమలు చేస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి 18 నెలలు దాటిన హామీలను అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను మోసం చేసినటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తక్షణమే పై హామీలను అమలు చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం ధర్నాలు చేస్తూ, నిరసనలు తెలుపుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ హామీలు అమలు చేసే వరకు పోరాటాలు చేస్తామని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పాల్వంచ పట్టణ, మండల నాయకులు జూపల్లి దుర్గాప్రసాద్, సంగ్లోత్ రంజిత్, మారూముళ్ల కిరణ్, కొత్తచెరువు హర్షవర్ధన్, కొట్టే రవి, పూజల ప్రసాద్, ఆలకుంట శోభన్, కాలేరు అఖిల్ మహర్షి, తోట లోహిత్ సాయి, గంగాధరి పుల్లయ్య, రుక్మాంగాదర్, మహమ్మద్ ఆదిల్, శ్రీకాంత్, కడలి సత్యనారాయణ, ఆర్.వి రమణ, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట ను విజయవంతం చేయాలి...

**- జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనీనా**

**- నేటి నుంచి 17 వరకు అంగన్‌వాడి బాట**

**కొత్తగూడెం, జూన్ 9 – ప్రభాతవార్త:**



ఈనెల 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు జరగబోయే "అమ్మ మాట అంగనవాడి బాట" కార్యక్రమంలో అంగనవాడి టీచర్ల నుండి సిడిపిఓల వరకు క్షేత్రస్థాయిలో భాగస్వాములై విజయవంతం చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లేనిన సోమవారం క్షేత్రస్థాయి సిబ్బందితో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లేనినా మాట్లాడుతూ... ముందుగా అంగన్వాడి కేంద్రాలను అహలోదకరమైన వాతావరణంలో ఉండే విధంగా చూసుకొని పెరటి తోటలు పచ్చదనంపై శ్రద్ధ పెట్టి మొదటి రోజు వచ్చే పిల్లల తల్లితండ్రులతో అంగన్వాడి కేంద్రాలలో సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేసుకొని ఫోటో దిగే విధంగా చర్యలు తీసుకోని, కార్పొరేట్ విద్యాసంస్థలకు అతీతంగా విద్యా బోధన అందిస్తున్న విధానం పై తల్లితండ్రులకు అవగాహన కల్పిస్తూ, అంగన్వాడి కేంద్రాల శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని కోరారు. మూడు సంవత్సరాల పైబడిన పిల్లలను చేర్పించే విధంగా గ్రామ మరియు పట్టణ స్థాయిలో స్వయం సహాయక గ్రూప్ సభ్యులు పిల్లల తల్లితండ్రులచే అవగాహన ర్యాలీలు నిర్వహించాలని, తదుపరి "స్వచ్ అంగనవాడి"లో భాగంగా అంగన్వాడి కేంద్రాలను శుభ్రపరచుకొని అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులకు పోషక విలు అంగనవాడి కేంద్రాలలో పోషణ వాటికలు ఏర్పాటు చేసి అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పోషకాహార విలువలు పెంపొందించే విధంగా అవగాహన కల్పించాలని, అంగనవాడి కేంద్రాలలో బోధిస్తున్న పూర్వ ప్రాథమిక విద్యపై తల్లితండ్రులకు వివరిస్తూ అదేవిధంగా క్రీడా నైపుణ్యతతో కూడిన విద్యను ఏ విధంగా అనుసరించాలో తెలియపరచాల్సిన మెటీరియల్ను అంగన్వాడి కేంద్రాలలో ఉండే విధంగా చూసుకుంటూ, గ్రామా పట్టణాలలో ఉన్న ప్రతి ఒక్క అంగనవాడి కేంద్రాలలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించి అట్టి కార్యక్రమానికి పిల్లల యొక్క తల్లితండ్రులు హాజరయ్యే విధంగా చూసుకోవాలని ఈ యొక్క సామూహిక అక్షరాభ్యాసానికి ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలు ఎవరైతే శారీరకంగా దృఢంగా ఉండి క్రమం తప్పకుండా హాజరవుతూ విద్యాభ్యాసంలో ముందంజలో ఉన్న తల్లితండ్రులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయాలని, అంగన్వాడి కేంద్రాలలో మౌలిక సదుపాయాలు అయినటువంటి విద్యుత్ సరఫరా నీటి సరఫరా, ప్రీ స్కూల్ కిట్, ఇప్పటికే సిద్ధంగా ఉంచామని, త్రుచా తప్పకుండా అంగన్వాడి కేంద్రాలలో పిల్లల ఎత్తు బరువులు క్రమం తప్పకుండా చూస్తూ వారి యొక్క ఆరోగ్య స్థితిగతులు పై తల్లితండ్రులకు వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అప్లికేషన్లలో నమోదు చేస్తూ పోషణ లోపం లేకుండా చూసే బాధ్యత ప్రతి ఒక్క అంగన్వాడి టీచర్ పై ఉందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన :ఇందిరమ్మ అమృతం" పథకం రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మన జిల్లాలో లాంఛనంగా ప్రారంభించడం జరిగిందని ఎవరైతే అంగన్వాడి కేంద్రాలలో 14 నుండి 18 సంవత్సరాల మధ్య నమోదైనటువంటి కిశోర బాలికలకు క్రమం తప్పకుండా అందజేస్తూ రక్తహీనత రహిత తెలంగాణ కోసం పాటుపడాలని కోరారు. గర్భిణీలు బాలింతలు చిన్నారులకు అంగనవాడి కేంద్రాలు అందించే పౌష్టికాహారం విలువలు తెలియజేస్తూ అంగన్వాడీ కేంద్రాలలోని వాటిని వినియోగించుకోవడం వల్ల కలిగే లాభాలు తెలియజేస్తూ, విధిగా కిశోర బాలికలకు అనేమియా బారిన పడకుండా వైద్య సిబ్బంది సహకారంతో రక్త పరీక్షలు నిర్వహించాలని రాష్ట్రంలోనే అత్యధిక ప్రాజెక్టులు కలిగిన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కావున అత్యధికంగా మూడు సంవత్సరాల పైబడిన చిన్నారులందరూ అంగన్వాడి కేంద్రాలు హాజరై విధంగా చొరవ తీసుకొని ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలని కోరారు ... అదేవిధంగా రేపు అనగా 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు అంగనవాడి కేంద్రాలలో నిర్వహించాల్సిన కార్యక్రమ వివరాలు వెల్లడించడం జరిగింది. మొదటి రోజున అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలు మరియు తల్లితండ్రులు సెల్ఫీలు తీసుకునే విధంగా చొరవ తీసుకోవాలని, అంగనవాడి కేంద్ర పరిసరాలలో ఇంకుడు గుంతలతో పాటు పోషణ వాటికలు ఏర్పాటు చేయటం, గ్రామ పట్టణ స్థాయిలో ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు పిల్లల తల్లితండ్రులచే ర్యాలీ నిర్వహించడం, "స్వచ్ అంగనవాడి" లో భాగంగా అంగనవాడి కేంద్రం పరిశుభ్రంగా ఉంచుకొని మౌలిక సదుపాయాలు అన్ని కల్పించాలని, సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించి పూర్వ ప్రాథమిక విద్య పై అవగాహన కల్పించడం, అంగన్వాడి కేంద్రాలలో బోధించే విద్యా విధానంపై తల్లిదండ్రుల అవగాహన కల్పించడం మన లక్ష్యమని తెలిపారు.




# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

**- ముమ్మరంగా టియుడబ్ల్యూజె(ఐజెయు) సభ్యత్వం నమోదు**

**మధిర జూన్ 9 ప్రభాతవార్త :**



జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టియుడబ్ల్యూజే (ఐజేయు) పనిచేస్తున్నదని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామనారాయణ కోరారు. నియోజకవర్గ కేంద్రంలో సోమవారం టియుడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం కొంతమంది జర్నలిస్టులకు సభ్యత్వాన్ని అందజేశారు. ముందుగా ఇటీవల బైపాస్ సర్జరీ చేసుకున్న టీయూడబ్ల్యూజే ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు పాగి బాలస్వామినీ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రామ నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై అనేక సంవత్సరాలుగా టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి పలు సమస్యలను పరిష్కారం చేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మండల ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు సాధించిన ఘనత ఈ యూనియన్ కే దక్కుతుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వ్యవహరిస్తున్న జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అదేవిధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని తాము కోరగా, ప్రభుత్వం నుండి సానుకూల స్పందన లభించిందన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించాలన్నారు. అనంతరం సభ్యత్వం ద్వారా వచ్చిన రూ. 8,200 నగదును పాగి బాలస్వామి జిల్లా బాధ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ సభ్యులు సామినేని మురారి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, ఉషోదయం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాహక్కు చట్టం ను అమలు చేయండి

**- జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన సిసిఆర్ ప్రతినిధులు**

**మధిర జూన్ 9 ప్రభాతవార్త :**



దేశంలో అమలవుతున్న విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని, పేద మధ్యతరగతి విద్యార్థులకు ప్రైవేటు విద్యాసంస్థలు 25శాతం సీట్లు కేటాయించాలని కోరుతూ కౌన్సిల్ ఫర్ సిటిజన్స్ రైట్స్ సంస్థ ప్రతినిధులు జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఈ మేరకు జిల్లా కో ఆర్డినేటర్ కోట. రవి చంద్ర భూపాల్ ఆధ్వర్యంలో సభ్యులు వినతిపత్రం అందజేస్తూసెక్షన్ 12(1)(డి) ప్రకారం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 25 సీట్లు ఆర్థికంగా మరియు సామాజికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు ఉచితంగా ఇవ్వాలని, విద్యా హక్కుచట్టం కల్పించిన వెసులుబాటను ఖచ్చితంగా అమలు చేయాలని కోరారు. ప్రస్తుతం ఈ చట్టం అమలులో జరుగుతున్న లోపాలు, ప్రభుత్వ పరంగా స్కూళ్లకు చెల్లించవలసిన రీయింబర్స్‌మెంట్ జాప్యం, సమాచారం లోపం వంటి అంశాలపై కలెక్టర్కు వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు సిసిఆర్ ప్రతినిధులు తెలిపారు. ఖమ్మం జిల్లాకు చెందిన ప్రతినిధులు జిల్లా బాధ్యులు ఎస్.కె. నాగుల్ షరీఫ్, టి. మురళీ కృష్ణ తదితరులు కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

# నవంబర్ నాటికి ఇందిరా మహిళాశక్తి భవనాలు పూర్తి చేయాలి

**- పెట్రోల్ పంప్ ఏర్పాటు అనువైన స్థలాలను వెంటనే ఎంపిక చేయాలి**

**- జూన్ 12న పండుగ వాతావరణంలో పాఠశాలల పునః ప్రారంభం కావాలి**

**- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సీతక్క**

**కొత్తగూడెం, జూన్ 9 – ప్రభాతవార్త:** నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) అన్నారు.సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) ,సి.ఎస్ కే.రామ కృష్ణా రావు లతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే బెనిఫిట్స్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర రుణాల కోసం మహిళలు పోయే దుస్థితి రాకుండా, జిల్లాలో పూర్తి స్థాయిలో నూతన మహిళా సంఘాలను తయారు చేసి మహిళలను గ్రూపు లలో జాయిన్ చేయాలని అన్నారు.మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి 10 రోజుల్లో గుర్తించాలని అన్నారు.సీఎస్ కె.రామకృష్ణా రావు మాట్లాడుతూ, 100 శాతం పిల్లలు బడులలో ఎన్ రొల్మెంట్ కల్గి ఉండాలని అన్నారు. బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. వేసవి సెలవులలో జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు లక్షా 12 వేల ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు నూతన బోధన పద్ధతుల పై శిక్షణ అందించామని అన్నారు. 10వ తరగతి పూర్తిగా సాధించిన విద్యార్థులు తప్పనిసరిగా పై చదువులు చదివేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చోరువ చూపాలని సీఎస్ సూచించారు. పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పిల్లలకు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు 58 వేల ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేసి, పాఠశాలకు అందించామని తెలిపారు. జిల్లాలో మహిళా సమాఖ్యల ద్వారా పెట్రోల్ బంక్ నిర్వహణకు రామవరం లో 12 గుంటల భూమి గుర్తించామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు మెరుగుపరిచేందుకుగాను బడిబాట కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్టు ఆయన వివరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు మరియు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన

**-అర్హులైన అందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



**ఖమ్మం రూరల్ ప్రభాత వార్త :**

ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రివర్యులు పొంగులేటి పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన మన రాష్ట్రంలో కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మంత్రి, ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలాల్లో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకు స్థాపనలు చేసారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో 94 లక్షల అంచనా వ్యయంతో ఖమ్మం సూర్యాపేట ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఆటో నగర్ పొన్నేకల్ డొంక వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, రెండు పడకల గృహం అప్పగింత ధృవ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. పోలేపల్లి గ్రామంలో పోలేపల్లి నుండి రాజీవ్ గృహకల్ప కాలనీ ఎన్.ఎస్. కెనాల్ లాక్స్ వరకు 2 కోట్ల 86 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఖమ్మం రూరల్ మండలం తెల్లారుపల్లి గ్రామం ఎస్సీ నివాస ప్రాంతంలో 50 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించనున్న 11 అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన ఎల్. బాబు, భారతి దంపతుల ఇంటి నిర్మాణానికి భూమి పూజలు చేసి, త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని, వెంట వెంటనే డబ్బులు మంజూరు చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తెల్దారుపల్లిలో మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 50 లక్షలతో నేడు అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని, వీటిని మరో 10 రోజులలో పూర్తి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో 81 లక్షల రూపాయల విలువ గల సిసి రోడ్లను గ్రామంలో నిర్మించామని మంత్రి గుర్తు చేశారు. ముత్యాలమ్మ గుడి నుంచి దోబిఘాట్ వరకు, ఖమ్మం నుంచి కోదాడ తెల్దారుపల్లి, తెల్దారుపల్లి నుంచి రాముడి చెరువు, తెల్దారుపల్లి నుంచి తల్లంపాడు వరకు 10 కోట్ల 50 లక్షల రూపాయలతో 4 రోడ్లు మంజూరు



చేసామని మంత్రి తెలిపారు. 81 లక్షల రూపాయలతో ఖమ్మం నుంచి తెల్దారుపల్లి వరకు రోడ్డు మరమ్మతు పనులు పూర్తి చేసామని అన్నారు. 20 లక్షల రూపాయలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేశామని, నీటిపారుదల శాఖ సంబంధిత రెండు పనులు పూర్తి చేశామని త్రాగునీటి ఇబ్బందులు పరిష్కరించామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల కోసం గతంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ నూతనంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం సరఫరా, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా 12 వేల రూపాయలకు పెంపు, 21 వేల కోట్ల రుణ మాఫీ, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గ్రామంలో 60 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, గత పాలకులు విస్మరించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా పూర్తి చేస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే బాధ్యత ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకుంటుందని, పేదలకు అండగా ఉండే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు మాట్లాడుతూ గత ఏడాదిన్నర కాలంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్, రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం సరఫరా చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామాలలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైయిన్, నీటి పారుదల కాల్వలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు వందల కోట్ల రూపాయలతో చేపట్టామని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ లను 200 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రామ్ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కుసుమ హరినాథ బాబా వారి ఆస్తుల పరిరక్షణ దిశగా అడుగులు

**-పరిరక్షణకు నూతన పాలకమండలి కార్యవర్గం కంకణం**

**-ఎట్టకేలకు దేవస్థానానికి చెందిన భూమిలో నుంచి ఆక్రమణదారుల సెంట్రింగ్ తొలగింపు**





**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

గత కొన్ని సంవత్సరాలుగా భద్రాచలం పట్టణంలోని శ్రీకుసుమ హరినాథ బాబా వారి ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్న సంగతి తెలిసిందే. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఆక్రమణ దారులను అడ్డుకున్న దాఖలాలు దాదాపు లేవు. కానీ ఇటీవల నూతనంగా ఏర్పడిన దేవస్థాన పాలకమండలి కార్యవర్గంతో స్వామి వారి ఆస్తులకు రక్షణ కలుగుతుందని పలువురు భక్తులు ఆశించారు. వారి ఆశలను కార్యవర్గం నిజం చేసింది. ఆస్తుల రక్షణకు నడుం బిగించింది. వివరాలలోకి వెళితే ... భద్రాచలం పట్టణంలోని సర్వే నెంబర్ 91/1లో గల శ్రీకుసుమహరినాథ్ బాబా వారి దేవస్థానంకు చెందిన 3.57 సెంట్ల విస్తీర్ణం కలిగిన దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి పట్టా భూమిని ఓ వ్యక్తి ఆక్రమించుకుని గుట్టుచప్పుడు కాకుండా నిర్మాణ కార్యకలాపాలు మొదలు పెట్టారు. ఈ తరుణంలో స్లాబ్ నిమిత్తం సెంట్రింగ్ అమరుస్తుండగా సమాచారం అందుకున్న ఆ శాఖ అధికారులు, ఇటీవల పాలకమండలి కార్యవర్గ సభ్యులు సెంట్రింగ్ పనులను అడ్డుకున్నారు. ఇటువంటి కార్యకలాపాలు మరలా పునరావృతమైన ఉపేక్షించేది లేదని, న్యాయస్థానాన్ని, రక్షకభటులను ఆశ్రయించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ శ్రీనివాస్, సభ్యులు తంబళ్ళ కృష్ణార్జునరావు, సీత, కుసుమ హరినాథబాబా దేవస్థానం కార్యనిర్వహణ అధికారి జీ.సుదర్శన్, దేవాలయ సిబ్బంది సలక కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.



దీంతో విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్, పలు ధార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేశారు. ఎట్టకేలకు దేవాదాయ శాఖకు చెందిన ఆస్తులను కాపాడడానికి ఆ శాఖ యంత్రాంగం, పాలకమండలి ముందుకు కదలడం హర్షణీయమని, ఆస్తుల రక్షణకు మా వంతు సహకారం అన్ని వేళలా అందిస్తామని పేర్కొన్నారు.

# భవిష్యత్ అంతా తెలంగాణా పబ్లిక్ స్కూల్స్ దే

**-పైలెట్ ప్రాజెక్టు కింద సిరిపురం, మహాదేవపురం ఉన్నత పాఠశాలలు**

**-తెలంగాణా విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి**

**మధిర జూన్ 9 ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక కార్యచరణ దృష్టితో చేపడుతున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ రానున్న రోజుల్లో విద్యారంగానికి దిక్సూచిగా మారనున్నాయని తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఐఏఎస్ అధికారి ఆకునూరు మురళి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు ప్రక్రియలో భాగంగా మధిర మండల పరిధిలోని సిరిపురం మహాదేవపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను, మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలను సోమవారం ఆయన పరిశీలించారు. తొలుత గవర్నమెంట్ హైస్కూల్ సిరిపురం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహదేవపురంలను సందర్శించి ఆ పాఠశాలలో ఆ గ్రామాలకు సంబంధించిన విద్యార్థుల తల్లిదండ్రులను గ్రామ పెద్దలను ఆ గ్రామంలోని రాజకీయ ప్రముఖులను కలసి తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ యొక్క ఆవశ్యకతను పాఠశాల తల్లిదండ్రులతోనూ , గ్రామ పెద్దలతోనూ సలహా కమిటీలను ఏర్పాటు చేయడం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మూడు విద్యాసంస్థలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా మండలానికి మూడు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సత్సంకల్పంతో పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ప్రపంచ విద్యారంగంతో పోటీపడే విధంగా మౌలిక వసతులతో కూడిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకుంటూ విద్యాబోధనను చేసేందుకు రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. భవిష్యత్తులో ప్రభుత్వ విద్యా రంగం ప్రత్యేకించి తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలలు దేశంలోనే విద్యారంగానికి మార్గదర్శకంగా నిలబడి ఉన్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో మధిర ప్రాంతాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా రూపుదిద్దాలన్న లక్ష్యంతో చేపడుతున్న కృషికి ఆయన అభినందనలు తెలిపారు. మరోమారు ఈనెల 16, 17 తేదీలలో మధిరకు రానున్నట్లు తెలిపిన ఆయన, ఈ మధ్యకాలంలో కార్యాచరణకు సంబంధించి తల్లిదండ్రులతో పూర్తిస్థాయి కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని స్థానికులను కోరారు. ఈ క్రమంలో మహాదేవపురం ఉన్నత పాఠశాలలో 506 మార్కులతో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి పై చదువులు చదువుకుండా ఇంటి వద్దనే ఉంటున్న చేజర్ల లక్ష్మి వివరాలు తెలుసుకొని తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి విద్యార్థిని తల్లిదండ్రులతో మాట్లాడి ఇంటర్ కళాశాలలో చేర్పించేలా ఒప్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ , జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ జిల్లా ఇంజనీరింగ్ సిబ్బంది, మండల విద్యాశాఖ అధికారి వై. ప్రభాకర్ ఆయా పాఠశాలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ఏం సి డైరెక్టర్ అద్దంకి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిడమానూరి వంశీకృష్ణ, చీదిరాలవెంకటేశ్వర్లు వేమిరెడ్డి లక్ష్మారెడ్డి ఆదూరి శ్రీను, మెండెం వెంకన్న పుతుంబాక కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

# భద్రాద్రి దేవస్థాన సంస్కృత పండితుడికి దక్కిన అరుదైన గౌరవం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో సంస్కృత పండితులుగా వ్యవహరిస్తున్న ఎస్టీజీ శ్రీమన్నారాయణచార్యులకు అరుదైన గౌరవం లభించింది. కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం న్యూఢిల్లీ, ఆచార్య వేదాంత విద్యాపీఠం శ్రీలాల్‌బహుదూర్ శాస్త్రీ రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఢిల్లీ, రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతిలు సంయుక్తంగా నిర్వహించిన బిరుదు ప్రధానోత్సవ వేడుకను మహారాష్ట్రలోని నాసిక్‌లో నిర్వహించారు. ఈ తరుణంలో ఎస్టీజీ శ్రీమన్నారాయాణచార్యులను ప్రాచ్య విద్యవిభూషణ అనే బిరుదుతో సత్కరించారు. ఈ సందర్భంగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, వైదిక బృందం, వేదపండితులు, అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

# నేడు తీన్మార్ మల్లన్న ఖమ్మం రాక


## బీసీ రిజర్వేషన్ బహుజన రాజ్యాధికార సదస్సు




**ఖమ్మం జూన్ 9 , ప్రభాత వార్త :** ఖమ్మంలోని ఎంబి గార్డెన్ లో నేడు జరిగే బీసీ రిజర్వేషన్, బహుజన రాజ్యాధికార సదస్సుకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు బహుజన పొలిటికల్ సెంటర్ నేత, పూలే అంబేడ్కర్ అధ్యయన వేదిక నిర్వాహకులు పొడగంటి రాంబాబు తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వేల సంవత్సరాలుగా కులం ఆధారంగా వచ్చిన పేదరికం సామాజిక అసమానతలను రూపుమాపాల్సిన అవసరం ఎంతైనా ఉందని, జనాభా ప్రాతిపదికన రావాల్సిన రాజకీయ, ఆర్థిక ,సామాజిక వాటాల కోసం రాజ్యాంగబద్ధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు దక్కాల్సిన వాటాలను దక్కించుకోవడం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. బీసీలకు రావాల్సిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బిసి చైతన్యాన్ని ప్రదర్శించే దిశగా రాజకీయాలకు అతీతంగా జరిగే బీసీ రిజర్వేషన్, బహుజన రాజ్యాధికార సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం బైపాస్ రోడ్డు ఎఫ్ సిఐ గోడం పక్కన ఉన్న ఎంబి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నేడు మధ్యాహ్నం 2 గంటలకు జరిగే ఈ సదస్సును విజయవంతం చేయాలని అందుకు బీసీలంతా పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ముఖ్య అతిథిగా హాజరవుతుండగా గౌరవ విశిష్ట అతిథిగా జస్టిస్ చంద్రకుమార్ హైకోర్టు జడ్జి, బిసి జనసభ రాష్ట్ర అధ్యక్షులు ఓయూ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు డి .రాజారాం యాదవ్, ఖమ్మం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ, మాధవ్, రజిని కుమార్, సుంకర శ్రీను, కూరాకుల నాగభూషణం, జానయ్య యాదవ్, పసుపులేటి నాసరయ్య తో పాటు పలువురు వక్తలు ఈ సభలో ప్రసంగించినట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పసుపులేటి నాసరయ్య, పాల్వంచ రామారావు, పెళ్లూరి విజయ్ కుమార్, లింగన బోయిన లక్ష్మణ్, పెద్దప్రోలు కోటేశ్వరరావు, టీవీ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పాలకవర్గాలు లేక పని భారంతో సతమతమవుతున్న కార్యదర్శులు

## మల్టీపర్పస్ వర్కర్లతో సమానంగా కార్యదర్శుల బాధ్యతలు
## కార్యదర్శులను వేధిస్తున్న ఆర్థిక సమస్యలు
## పాలకవర్గాలు లేకపోవడంతో అధికార ప్రతిపక్షాల మధ్య నలుగుతున్న జీవితాలు
## కత్తి మీద సాము లాగా కార్యదర్శులు ఉద్యోగం




**పెనుబల్లి, ప్రభాతవార్త, జూన్ 09:** గ్రామపంచాయతీలో పాలకవర్గ పదవీకాలం ముగిసి ఏడాదిన్నర కావస్తున్న నేటికీ ఎన్నికల ప్రక్రియ పూర్తి కాకపోవడంతో కార్యదర్శుల పని అగమ్య గోచరంగా మారింది. ఎంతో కష్టపడి ఉన్నత చదువులు చదివి కుటుంబ జీవన కోసం కార్యదర్శులుగా చేరిన అనేకమంది సమస్యలతో సతమతమవుతూ ఇటు పనిచేయలేక ఉద్యోగం మాని లేక మానసిక వేదనకు గురవుతున్నారు. పాలకవర్గాలు లేకపోవడంతో ప్రతి సమస్య పట్ల కామే బాధ్యత వహించాలని ఉన్నతాధికారుల ఆదేశాలతో చేసేది లేక మల్టీపర్పస్ వర్కర్ల కంటే హీనంగా పనిచేస్తూ కాలం వెళ్లదీస్తున్నారు దీనికి తోడు పాలకవర్గాలు లేకపోవడంతో అధికార ప్రతిపక్ష నాయకుల మధ్య నలిగిపోతూ రోజులు గడుపుతున్నారు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగం సంపాదించామని సంతోషం కంటే విధి నిర్వహణలో ఎదురయ్యే అనేక సమస్యలతో మనశ్శాంతి లేని జీవితాలు గడుపుతున్నట్లు కార్యదర్శులు బహిరంగంగానే తమ బాధను, అసహనాన్ని వెళ్లగక్కుతున్నారు. ఉదాహరణకు మండలంలోని ఓ గ్రామ పంచాయతీలో పాలకవర్గం ఏర్పడకపోయినా మాదే పెత్తనం అంటూ అధికార పార్టీకి చెందిన నాయకుడు గ్రామపంచాయతీ ట్రాక్టర్లు తీసుకువెళ్లి తన ఇంట్లో పెట్టుకోవడంతో ఇటు అధికార పార్టీ వారిని కాదనలేక అటు ప్రతిపక్ష పార్టీ వారిని సంతృప్తి పరచలేక సతమతమవుతున్నారు. అంతేకాక గ్రామాల్లో జరుగుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమంలోనూ, తమకు సంబంధం లేని వాటిని కూడా తమకు బాధ్యతలు అప్పగిస్తున్నారని వారు వాపోతున్నారు. కనీసం సెలవు దినాల్లో కూడా కుటుంబ సభ్యులతో కలిసి ఉండే పరిస్థితి లేదని, ఏ నిమిషంలో ఏమి ఉపద్రవం వచ్చి పడుతుందోనని నిత్యం గ్రామపంచాయతీల గురించే ఆలోచించాల్సి వస్తుందని పెదవి విరుస్తున్నారు. సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి సోనాలి కూడా పైన పేర్కొన్న అన్ని సమ స్యలను ఎ ద ు ర ో ్క వ డ వే ు కాకుండా, ఈమె పని చే సే గ్రామపంచాయతీలో మరికొన్ని వింత సమస్యలు కూడా లేకపోలేదు ఆ క్రమంలోనే పని ఒత్తిడి వలన ఈ అధికార ప్రతిపక్ష నాయకులను మెప్పించే క్రమంలో మానసిక ఒత్తిడి కూడా గురవడం కూడా ఈరోజు ఆమె ప్రమాదానికి కారణం అని అనేకమంది గుసగుసలాడుతున్నారు. ఏదేమైనా ఉన్నత చదువులు చదివి కొలువు వచ్చిందని సంతోషించాలో ఎదురవుతున్న సమస్యలను చూసి కృంగిపోవాలో తెలియక బాధపడుతున్న పంచాయతీ కార్యదర్శులు బాధలు తీరేది ఎన్నడు. గ్రామపంచాయతీ పాలకవర్గాలు ఏర్పడితే వీరి బాధలు, ఆర్థిక సమస్యలు తీరుతాయని ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న కార్యదర్శుల ఆశలు అడియాశలు గానే మిగులుతున్నాయి. ప్రభుత్వం ఇకనైనా గ్రామపంచాయతీ పాలకవర్గాలు ఎన్నిక ప్రక్రియను పూర్తి చేసి కార్యదర్శులకు పని ఒత్తిడి తగ్గించడమే కాకుండా, గ్రామపంచాయతీలో కుంటుపడిన పారిశుధ్యం అభివృద్ధిని వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# పారిశుద్ధం ఆదిలోనే అస్తవ్యస్తం....?

## మురుగు, సిల్ట్,చెత్త కుప్పలతో దర్శనం...
## కంపు కొడుతున్నా చోద్యం చూస్తున్న గ్రామాధికారులు...?

**కొణిజర్ల జూన్ 09 ప్రభాత వార్త:** ఆహ్లాదకరమైన మానసిక ప్రశాంత వాతావరణానికి గ్రామాలే పట్టుగొమ్మలు.. అలాంటి గ్రామాలు ఎక్కడికక్కడ మురుగు, పూడిక,చెత్త పేరుకుపోయి పెంటదిబ్బల్లా తయారై డంపింగ్ యార్డ్ లను తలపిస్తూ దుర్గంధం వెదజల్లుతూ వర్షాకాలం సమీపిస్తున్న ఆదిలోనే పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారి కంపు కొడుతున్నా కూడా అధికారులు పట్టింపు కరువై చోద్యం నట్లుంది కొణిజర్ల మండల పరిధిలో ఆయా గ్రామాల్లో పరిస్థితి..వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలో గల పెద్దమునగాల గ్రామ పంచాయతీలో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి, డ్రైనేజీలు నిండుకొని, మురుగునీళ్లు నిలబడి దుర్గంధం వెదజల్లుతుండగా,దానికి తోడు గ్రామానికి ఆనుకొని ఉన్న చెరువు,గ్రామ పరిసర ప్రాంతాల్లో కొందరు గ్రామస్తులు చెత్త వేయడం అది దిబ్బల్లా పేరుకొని కంపు కొడుతుండడంతో రహదారిపై వెళ్తున్న ప్రయాణికులు ఇదేంటి దుస్థితి బాబోయ్ అంటున్న తీరు. అంతా కళ్ళకు కనబడుతున్నా పట్టించుకునేది లేనట్లుంది ఆ గ్రామ అధికారులు, సిబ్బంది వ్యవహార తీరు. నాటి ప్రభుత్వ హయాంలో పరిశుభ్రమైన గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ గ్రామ పంచాయతీకి పక్కాగా డంపింగ్ యార్డ్లను నిర్మించి, ట్రాక్టర్లను,సిబ్బందిని సమాకూర్చి వారి ద్వారా చెత్తను సేకరించి తడిచెత్త, పొడి చెత్తను వేరు చేసేలా ఆచరణ ప్రణాళికలు రచిస్తే అది మరచిన అధికారులు నిర్లక్ష్య వైఖరితో పరిశుభ్రతను ప్రక్కదోవ పట్టించి అపరిశుభ్రతను పెంచి పోషిస్తున్నట్లుంది. మరోపక్క పరిశుభ్రతకు మారుపేరు గావించి ఆదర్శ గ్రామపంచాయతీగా పెద్దమునగల గ్రామం పేరు తెచ్చుకున్నా కూడా,నేటి పరిస్థితి అందుకు భిన్నంగా ఉండడం శోచనీయం కాగా గ్రామానికి మానిహారంలా ఆనుకొని ఉన్న చెరువు ప్రధాన రహదారి ప్రక్కన కిలోమీటర్ పొడవునా కనుచూపు మేరలో జల కళతో ఆహ్లాదాన్ని పంచుతూ, ప్రశాంత వాతావరనాన్ని కల్పిస్తున్నా కొందరు ప్రబుద్ధులు తమ ఇష్టానుసారంగా చెత్త, తదితర వాడేసిన వస్తువులు, చెరువు ఒడ్డున వేయడం, అవి కాస్త కుప్పలుగా పేరుకుపోయి దుర్గందం వెదజల్లుతుండడంతో చూసే ప్రజలు ఇదే ఇలా ఉంటే మిగతా గ్రామాల పరిస్థితి కూడా అంతే ఆద్వాణ్ణంగా ఉన్నాఏమోనని పలువురు అసహనానుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వర్షాకాలం సమీపించి వర్షాలు పడుతున్న తరుణంలో ముందే డ్రైనేజీలను పూడిక తీసి శుభ్రపరచి సిద్ధంగా ఉంచేది పోయి ఇలా ఆదిలోనే పారిశుధ్యం అస్త వ్యస్తంగా ఉంచడం చూస్తే అధికారులు నిర్లక్ష్య ధోరణి ఏమాత్రం ఉందో నిలువుటద్దంగా కనబడుతుంది. ఇట్టి విషయమై సంబంధిత అధికారులు స్పందించి, చెత్తను డంపింగ్ యార్డ్లోనే పడవేయాలని మరెక్కడా పడవేయకుండా ఉండేలా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు పరిశుభ్రమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.




# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వారంలో పరిష్కరించాలి

**ఖమ్మం కార్పొరేషన్ జూన్ 9 ప్రభాత వార్త :** సోమవారం ప్రజావాణి సందర్భంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ శ్రీజ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను త్వరగా పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని వచ్చిన దరఖాస్తులను ఈ వారంలో పరిష్కారం అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



# డిగ్రీ కాలేజ్ ఎగ్జామ్ కంట్రోలర్ ను తొలగించాలి

## ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఎదుట విద్యార్థుల ఆందోళన

**ఖమ్మం విద్యా విభాగం జూన్ 9, ప్రభాత వార్త:** ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఎగ్జామ్ కంట్రోలర్ ను విధుల నుంచి తొలగించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ , ఎస్ ఆర్ అండ్ బి జి యన్ ఆర్ కాలేజ్ అధ్యక్షులు వినయ్, ప్రధాన కార్యదర్శి సందీప్ , ఉపాధ్యక్షులు నజీర్ జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. గెటవుట్ టు మై చాంబర్ అని విద్యార్థిని చిన్న చూపుతో అసభ్యకరమైన మాటలు మాట్లాడుతున్న ఎగ్జామ్ కంట్రోలర్ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు నేతలు మాట్లాడుతూ . ఎస్. ఆర్. బి. జి. యన్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ పేద విద్యార్థులకు విద్యకు కేంద్రము గా ఉంది డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం రెండో సెమిస్టర్ ఎగ్జామ్ రాయబోతున్న కొంతమంది డిగ్రీ విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించగా ఫీజు రిసిప్ట్ ఇవ్వడానికి వెళ్లిన విద్యార్థులను ఎగ్జామ్ కంట్రోలర్ దృష్టికి తీసుకెళ్లడం కోసం కంట్రోలర్ దగ్గరికి వెళితే అక్కడున్న విధులు నిర్వహిస్తున్న ఎగ్జామినేషన్ కంట్రోల్ సత్యవతి ఫీజు చెల్లించడం మాకు సంబంధం లేదు అంటూ విద్యార్థి పట్ల అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశారని, బాధ్యత కలిగిన ఒక అధికారి ఫీజుల సొమ్ము అంశంలో బాధ్యత రహితంగా వ్యవహరించడం సరైనది కాదని వాడు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించండి అంటే మీరంతా విద్యార్థుల లేక ?రౌడీషీటర్లు అని విద్యార్థుల్ని రౌడీలు అంటూ గెటవుటు మై చాంబర్ అని వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. ఎగ్జామ్ కంట్రోలర్ని తక్షణమే వీధుల నుండి తొలిగించాలని ఖమ్మం జిల్లా మంత్రులను, ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు డివిజన్ కార్యదర్శి పృద్వి కాలేజీ నాయకులు సాదిక్, అన్వేష్, షరీఫ్, కార్తీక్, వరుణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చిన అన్నిహామీలు అమలుచేయాలి

**- జిల్లాలోని సాగుభూములకు సీతారామా నీళ్లు అందజేయాలి**

**- మణుగూరులో బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా**



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 9 ః**

ఎన్నికల ముందు కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన అన్నిహామీలను అమలుచేయాలని మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ కార్యదర్శులు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్‌లు అన్నారు. సోమవారం మణుగూరు పట్టణ, మండల బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు భారీధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీతారామా ప్రాజెక్టు నీళ్ల జిల్లాలోని సాగుభూములకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడి రైతులు భూములు నష్టపోయి ప్రాజెక్టు నిర్మాణానికి అవకాశం కల్పిస్తే ఇక్కడి నుంచి నీటిని వేరేజిల్లాకు తీసుకెళుతున్నారన్నారు. ముగ్గురు మంత్రులు ఉండి కూడా భద్రాద్రి జిల్లాకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. అమలుకాని హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్‌పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టిన ఆరుగ్యారెంటీలు అమలుచేయకుంటే కాంగ్రెస్‌పార్టీ ముగ్గురు మంత్రులను వదిలిపెట్టమన్నారు. ఎక్కడికక్కడ గ్రామాల్లో నిలదీయడం జరుగుతుందన్నారు. ప్రజలపక్షాన నిలబడి పోరాటంచేస్తామని అన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ నాయకులు ఎడ్ల శ్రీనివాస్, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, ఆవుల నర్సింహారావు, ఎడవల్లి వెంకటయ్య, జావిద్‌పాష, ప్రభుదాస్, మేకల రవి, వేర్పుల సురేష్, బోశెట్టి రవి, గుర్రం సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పగడాల**



**పినపాక ప్రభాతవార్త, జూన్ 9:**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ గోపాలకృష్ణకు ఎన్నికల హామీలు అమలు చేయాలని మెమరండం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అయినా తర్వాత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని పార్టీ కార్యకర్తలతో కలిసి నినాదాలు చేపట్టారు. అనంతరం ఆ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలైనా ఆరుగ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరికి పారాదర్శకంగా అమలు చేయాలన్నారు. అదేవిధంగా గోదావరి నదిపై నిర్మించిన సీతారామ ప్రాజెక్టు పారుతున్న నీటిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గానికి చెందిన రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ 13 వేల కోట్ల రూపాయలతో సీతారామ ప్రాజెక్టుని నిర్మిస్తే ప్రస్తుత ప్రభుత్వం స్థానిక ప్రాంత రైతులకు చుక్క నీరందించలేదని ఆయన విమర్శించారు. అమలు కాని ఆరు గ్యారంటీలను హామీలుగా ఇచ్చి వాటిని అమలు చేయలేక రోజుకో మాట మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలం వెల్లదీస్తుందన్నారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, రైతులు పాల్గొన్నారు.

## ఇతర జిల్లాలకు నీటిని తరలించే ప్రక్రియను మానుకోవాలి

**- సీతారామ జలాలను భద్రాద్రి జిల్లాకు అందించాలి**

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య**

**- తహసిల్దార్ కార్యాలయంలో మెమోరండం అందజేత**



**కరకగూడెం, ప్రభాతవార్త:**

సీతారామ ప్రాజెక్టు నీళ్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి అందించాలని కరకగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల సోమయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు పిలుపు మేరకు సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి పార్టీ శ్రేణులతో ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ కార్యాలయంలోని కంప్యూటర్ ఆపరేటర్ కౌసల్య కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాజెక్టు కొరకు సాగు భూమి ఇచ్చిన వాళ్లకు నీళ్లు అందించకుండా వేరే జిల్లాకు నీళ్లు తరలిస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తక్షణమే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలలోని 13 అంశాలను ఇప్పటివరకు నెరవేర్చలేదని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రాంతంలో ఏ ఒక్క ప్రాజెక్టు నిర్మించలేదని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దూర దృష్టితో ఈ ప్రాంతంలో ప్రాజెక్టు నిర్మాణం చేపట్టితే ఆ నీళ్లను కూడా ఇతర జిల్లాలకు తీసుకపోవడం అనేది దుర్మార్గమైన చర్య అని దీనిని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనాలోచిత నిర్ణయాల వల్ల ఇప్పటికీ జిల్లా రైతాంగం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటుందని, తక్షణమే ఇతర జిల్లాలకు నీటిని తరలించే ప్రక్రియను మానుకోవాలని లేదంటే ప్రజల తరపున బిఆర్ఎస్ పార్టీ ముమ్ముందు మరిన్ని పోరాటాలకు సిద్ధమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బైరిశెట్టి చిరంజీవి, కొమరం రాంబాబు, గుడ్ల రంజిత్, గాంధర్ల సతీష్, కొంపెల్లి చిన్న రామలింగం, పోగు వెంకటేశ్వర్లు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర హైకోర్టులో కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావుకు ఊరట...

**- ఎన్నికల అఫిడవిట్‌పై నందు అగర్వాల్ వేసిన పిటిషన్ కొట్టి వేసిన హై కోర్ట్.**

**కొత్తగూడెం టౌన్, జూన్ 9 – ప్రభాతవార్త:**



ఎమ్మెల్యేగా కూనంనేని సాంబశివరావు అనర్హుడని, వెంటనే అతని పదవిని రద్దు చేయాలని హైకోర్టులో ఓ వ్యక్తి వేసిన పిటీషన్‌ను ఎట్టకేలకు రాష్ట్ర హైకోర్టు రద్దు చేసింది. అసలు ఆ పిటీషన్‌లో ఎలాంటి వాస్తవాలు లేవని పూర్తి విచారణ అనంతరం నిర్ధారణ అయింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుపై వేసిన ఎన్నికల ఫిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తీర్పు వెలువరించడంతో సీపిఐ శ్రేణుల్లో రాష్ట్ర వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేసును వాదించిన హైకోర్టు సీనియర్ న్యాయవాది జి విద్యాసాగర్, బొమ్మగాని ప్రభాకర్‌లను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా సీపీఐ కార్యదర్శి సాబీర్‌పాషాలు కలుసుకొని కృతజ్ఞతలు తెలిపారు.




## ఫీవర్‌సర్వే

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 9 ః**



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం చినరావిగూడెం గ్రామంలో ఫీవర్‌సర్వే నిర్వహించారు. అనంతరం సీజనల్ వ్యాధులపై వైద్యసిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, కృష్ణ, జయమ్మ, లక్ష్మిరేఖ తదితరులు పాల్గొన్నారు.

## మైన్స్, డిపార్టుమెంట్లలో ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలి

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 9 ః**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని మైన్స్, డిపార్టుమెంట్లలో ఖాళీలభర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం ఏరియా ఎస్వోటూ జీఎం డి. శ్యాంసుందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు బంగారి పవన్‌కుమార్, మస్తాన్, డి. రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 11న తెలంగాణభవన్‌కు తరలిరావాలి

**- పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 9 ః**

ఈ నెల 11న బీఆర్ఎస్‌పార్టీ అధినేత కేసీఆర్ కాళేశ్వరం కమీషన్ ఈసీ గోష్ ముందు హాజరుకానున్నారని ఈ సందర్భంగా కేసీఆర్‌కు మద్దతుగా భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా ఉన్న బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతిఒక్కరు ఉదయం 9గంటలకల్లా తెలంగాణ భవన్‌కు తరలిరావాలని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు కోరారు. ఆయన సోమవారం ప్రభాతవార్తతో మాట్లాడారు. తెలంగాణ జీవధార కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్యప్రచారాలు చేస్తూ బీఆర్ఎస్‌ను ఏదోవిధంగా అస్థిరపరచాలనే కుట్రలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ మంత్రి, సీనియర్ నాయకులు హరీష్‌రావుకు, బీఆర్ఎస్‌పార్టీ అధినేత కేసీఆర్‌కు నోటీసులిచ్చి కమీషన్ ముందు హాజరుకావాలని కోరిందన్నారు. ఈ నెల 11న బీఆర్ఎస్‌పార్టీ అధినేత కేసీఆర్ కమీషన్ ముందు హాజరవుతున్నారని, ఈ సందర్భంగా మద్దతు తెలిపేందుకు పెద్దఎత్తున జిల్లాలోని బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధసంఘాల నాయకులు తెలంగాణభవన్‌కు తరలిరావాలని కోరారు.

# సీతారామ నీళ్లు జిల్లా రైతాంగానికి అందించాలి..

**- ధర్నాలో దిండిగాల**

**ఇల్లందు, జూన్ 9, ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల రైతాంగానికి సీతారామ ప్రాజెక్టు నీళ్లు అందించాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత దిండిగాల రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీతారామ నీళ్ళు ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 13 హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన దగ్గర నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏ ప్రభుత్వం కూడా ఒక్కటంటే ఒక్క ప్రాజెక్టు కూడా ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ పినపాక నియోజకవర్గం లోని అమ్మవారి పల్లి వద్ద సీతమ్మ సాగర్ ఎత్తిపోతల పథకాన్ని నెలకొల్పారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తి చేశారన్నారు. ఈ క్రమంలో వచ్చిన అసెంబ్లీ ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దారుణమైన మోసానికి పాల్పడిందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల రైతాంగానికి సాగునీళ్ల అందించకుండా ముగ్గురు మంత్రులు పక్క జిల్లాలకు ఆ నీటిని తరలించి జలదోపిడికి పాల్పడ్డారని తీవ్రంగా ఆరోపించారు. ఆ ముగ్గురు రాష్ట్రానికా లేక ఒక్క ఖమ్మం జిల్లా కేనా మంత్రులు అని ప్రశ్నించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 13 హామీలను ప్రభుత్వం ఏర్పడ్డ వంద రోజుల్లోనే అమలు చేస్తామని చెప్పి ప్రజలను తీవ్రంగా మోసం చేశారన్నారు. తక్షణమే సీతారామ ప్రాజెక్టు నీళ్లను జిల్లా రైతాంగానికి అందించాలని, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని తెలిపారు. ఇప్పటికైనా హామీలను అమలు చేయడంతో పాటు సీతారామ ప్రాజెక్టు నీళ్లను జిల్లాకు అందించకపోతే ప్రజల పక్షాన నిలబడి ఉద్యమిస్తామని హెచ్చరించారు. అంతకు ముందు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల నాయకులు ఎస్. రంగనాథ్, సిలివేరి సత్యనారాయణ, జెకె శ్రీను, శీలం రమేష్, పరుచూరి వెంకటేశ్వర్లు, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ...

**- పాల్గొన్న అదనపు కలెక్టర్ వేణుగోపాల్**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 9 – ప్రభాతవార్త:**








మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అలింకో వారి సౌజన్యంతో సామాజిక అధికారిత శివిర్ దివ్యాంగుల సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం తెలంగాణ స్కూల్ పాత కొత్తగూడెం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినా అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ దివ్యాంగులు వారి తెలివితేటలతో, వారి సామర్థ్యాన్ని బట్టి పనులు చేసుకొని అన్ని రంగాలలో రాణించాలని, వారి దినచర్యలో భాగంగా ఈ సహాయ ఉపకరణాలు ఎంతో ఉపయోగపడతాయని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించాలని అన్నారు. గత అక్టోబర్ నెలలో జిల్లాలోని గుండాల, భద్రాచలం, అశ్వరావుపేట, ఐ.డి.ఓ.సి. పాల్వంచ ప్రదేశాలలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరము నిర్వహించడం జరిగింది. ఎంపికైన 440 మంది దివ్యాంగులకు 1057 సహాయ ఉపకరణాలు(విలువ 1.11 కోట్లు) పంపిణీ చేయడం జరిగింది. లబ్ధిదారులకు బ్యాటరీ ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలు, సిపి చైర్స్, చంక కర్రలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీ సీఈవో బి.నాగలక్ష్మి, డిఎంహెచ్వో భాస్కర్ నాయక్, సిడిపిఓ పద్మశ్రీ, ఐ.ఈ.డి శ్రీరామ్, టి.వి.పి.ఎస్. అధ్యక్షుడు సతీష్, డి.సి.పి.ఓ.హరి కుమారి, సఖి అడ్మిన్ శుభ శ్రీ, హబ్ కోఆర్డినేటర్ రూప, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సందీప్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బంది వరప్రసాద్, నరేష్, ప్రవీణ్, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన వర్కర్లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**- కలెక్టరేట్ వంట కార్మికుల ధర్నా**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 9 – ప్రభాతవార్త:**

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. విద్యాశాఖ అధికారులకు వినతిపత్రం అందజేయడం జరిగినది. అనంతరం ఈ ధర్నా లో పాల్గొన్న ఏఐటీయూసీ రాష్ట కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభానికి రెండు రోజులే ఉంది, కానీ వంట కార్మికులకు గత సంవత్సరం వంట బిల్లులు, వేతనాలు, కోడి గుడ్ల బిల్లులు పెండింగ్ లోనే ఉన్నాయి మరి ఇప్పుడు వంటలు ఎలా చేయాలో అధికారులు ఆలోచన చేయాలని కోరారు, అలాగే 2023 అక్టోబరు నెల నుండి అల్పాహారం బిల్లులు కూడా పెండింగ్ లోనే ఉన్నాయి అన్నారు దానితో పాటు రాగి జావ తయారు చేయడానికి గ్యాస్ సిలిండర్ల ఖర్చు చాలా అవుతుంది ఎలాంటి పారితోషికం లేకుండా తయారు చేయడం ఇబ్బంది కనుక రాగి జావ కు ప్రతీ విద్యార్థికి రూ,,2/ చెల్లించాలని డిమాండ్ చేశారు అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రూ 10 వేల వేతనం వెంటనే చెల్లించాలని డిమాండ్ పెండింగ్ బిల్లులు వేతనాలు కోడి గుడ్ల బిల్లులు అన్నీ పాఠశాలలు ప్రారంభానికి ముందే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నన బోజన కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మీ, స్వప్న, ఎండూరి ప్రభావతి, లక్ష్మి, నర్సమ్మ, సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# రూ.40 వేల సహాయం చేసిన ఆదివాసి హెల్ప్ లైన్..

**ఇల్లందు టౌన్, జూన్ 9, ప్రభాతవార్త:**



ఆదివాసీ నేత తాటి రామారావు కుమార్తె 13 సంవత్సరాల మంజీరా కు ఆదివాసి హెల్ప్ లైన్ సంస్థ ఉద్యోగులు సోమవారం హైదరాబాదులో 40 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఖమ్మం జిల్లా, సింగరేణి మండలం పోలంపల్లికి చెందిన తాటి రామారావు కుమార్తె మంజీరా 8వ తరగతి చదువుతున్నది. గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాదులోని పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నది. రెండు కిడ్నీలు పనిచేయకపోవడంతో వైద్యులు డయాలసిస్ కు చికిత్స చేస్తున్నారు. ఆమె ఆరోగ్య పరిస్థితి విషమించిన విషయం తెలుసుకున్న ఆదివాసి ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆరోగ్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ లైన్ వ్యవస్థాపకులు కబ్బాకుల రవి, ప్రధాన కార్యదర్శి కుంజ కృష్ణ, సంయుక్త కార్యదర్శులు కోడెం కృష్ణ, కల్తీ రాంబాబు, కోర్స ఆదినారాయణ, గలిగ రాంబాబు, బోర్ర రాంబాబు తదితరులు ఉన్నారు.

# నిజం గెలిచింది కోర్టులో నిరూపణ అయింది

**- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం**

**- అనర్హత పిటిషన్ కొట్టివేయడంతో పాల్వంచలో సీపీఐ సంబరాలు**

**పాల్వంచ టౌన్, జూన్ 9 – ప్రభాతవార్త:**

నిజం గెలిచింది ఆ విషయం కోర్టు తీర్పుతో నిరూపణ అయిందని, ప్రజా తీర్పును అపహాస్యం చేద్దామని కొందరు స్వార్థపరులు ప్రయత్నించి కోర్టు తీర్పుతో భంగపడ్డారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం హర్షం వ్యక్తం చేశారు. కొత్తగూడెం కి చెందిన మందులాల్ అగర్వాల్ ఎమ్మెల్యే కూనంనేని పై వేసిన అనారహత పిటిషన్ గౌరవ హైకోర్టు సోమవారం డిస్మిస్ చేయడంతో పాల్వంచలో సిపిఐ శ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటాయి. స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ నుండి పాల్వంచ పట్టణంలోని ప్రధాన కూడలిలో టపాసులు కాలుస్తూ ప్రదర్శన నిర్వహించారు. పూనంనేనికి అనుకూలంగా తీర్పురావటంతో తమ ఆనందాన్ని ప్రజలతో పంచుకున్నారు కూనంనేని జిందాబాద్ సిపిఐ జిందాబాద్ నినాదాలతో ముందుకు సాగారు. ఈ సందర్భంగా ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ ఎన్నికల అనర్హత పిటిషన్ కొట్టివేస్తూ గౌరవ హైకోర్టు ప్రత్యర్థికి మొట్టికాయలు వేసింది అన్నారు. దీనితో ధర్మం ఆలస్యమైన నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు ఉప్పుశెట్టి రాహుల్ గుండాల నాగరాజు, నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, మన్నెం వెంకన్న, రహమాన్, గౌస్, గిరి, వేములపల్లి రాజశేఖర్, కోరే కృష్ణ, రామారావు, సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.



## కొత్తగూడెంలో మిన్నంటిన సీపీఐ సంబురాలు

### - ఎమ్మెల్యే కూనంనేనిపై వేసిన అనర్హత పిటీషన్ డిస్మిస్ చేసిన హైకోర్టు

### - మోటార్ సైకిళ్లతో ర్యాలీ... బాణసంచా పేల్చి సంబురాలు

కొత్తగూడెం టౌన్, జూన్ 9 – ప్రభాతవార్త:



కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుపై ప్రత్యర్థి ప్రోద్భలంతో ఓ వ్యక్తి వేసిన అనర్హత పిటిషన్ ఏడాదిన్నర నిరీక్షణ అనంతరం గౌరవ తెలంగాణ హై కోర్ట్ సోమవారం డిస్మిస్ చేసింది. అనర్హత పిటిషన్ డిస్మిస్ కావడంతో నియోజకవర్గంలో సిపిఐ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం ఖశేషగిరిభవన్ఖ నుంచి మోటార్ సైకిళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రధాన సెంటర్లలో బాణాసంచా పేల్చి తమ ఆనందాన్ని చాటుకున్నారు. ర్యాలీ సందర్భంగా సెంటర్లలో జరిగిన సభల్లో నాయకులు మాట్లాడుతూ దొడ్డిదారిన అందలం ఎక్కుదామనుకున్న ప్రత్యర్థులకు గౌరవ న్యాయస్థానం ఇచ్చిన తీర్పు చెంపపెట్టులాంటిదని, ఇది ప్రజల గెలుపన్నారు. అప్రజాస్వామికంగా పదవి పొందాలనుకోవడం అవివేకమని, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవ హైకోర్టు పరిగణలోకి తీసుకొని న్యాయమైన తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. కూనంనేని నేతృత్వంలో నియోజకవర్గం అన్నివిధాలా అభివృద్ధి సాదిస్తున్న క్రమంలో జీర్ణించుకోలేని కొందరు వ్యక్తులు అభివృద్ధిని, కూనంనేని చేస్తున్న కృషిని అడ్డుకునే కుట్రలు చేస్తున్నారన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా నియోజకవర్గం అన్నివిధాలా అభివృద్ధి సాదిస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, మునిగడప వెంకటేశ్వర్లు, గెడ్డాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమారి, ఎస్ కె ఫహీమ్, పొలమూరి శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, పల్లపోతూ సాయి, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, సత్యనారాణయ చారి తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ జలాలను భద్రాద్రి జిల్లాకు అందించాలి

కొత్తగూడెం, జూన్ 9 – ప్రభాతవార్త:

సీతారామ ప్రాజెక్టు జలాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రైతాంగానికి అందించాలని కొత్తగూడెం మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కొత్తగూడెం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, కార్యకర్తలతో కలిసి తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం తాసిల్దార్ పుల్లయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. జిల్లాలో ప్రవహిస్తున్న గోదావరి జలాలను భద్రాద్రి జిల్లా రైతాంగానికి అందించాలని కోరారు. ముగ్గురు మంత్రులు ఉండి స్థానిక రైతాంగానికి సాగునీరు ఇవ్వకపోవడం జలదోపిడి అవుతుందని చెప్పారు. జిల్లా రైతులకు సాగునీరు ఇచ్చాకే ఇతర ప్రాంతాలకు తరలించాలని హితవు పలికారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలను అమలు చేయాలన్నారు. 100 రోజుల్లోనే 6 గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కాక వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే ఏడాదిన్నర కాలం పూర్తయిందని, 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేదాకా పార్టీ పక్షాన ప్రజల పక్షాన నిరంతరం పోరాడతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు పార్టీ సీనియర్ నాయకులు మాజీ కాన్సిలర్ ప్రసాద్, తొగరు రాజశేఖర్, హుస్సేన్, జయరాం, మాజీ సర్పంచ్ సాగర్, మైనారిటీ సెల్ ఖాజా భక్ష్, ఎస్సీ సెల్ రావెళ్ళ మధు, ఎస్టీ సెల్ నాయకులు పూర్ణచందర్, సూరిబాబు,అన్వార్ రాచపల్లి శ్రీనివాస్, రేణిగుంట్ల రాంబాబు , సుందర్ పాసి, నిజాం, ్ర కిమ్, తలుగు అశోక్, ఎండీ రషీద్, ప్రశాంత్, చంద్రశేఖర్, మహిళా నాయకులు ఎండీ రెహనా సుల్తానా, శైలజ, సంధ్య, జ్యోతి, మాధవి, ఎండీ ఖతీజ, నందిని, కళావతి, వెన్నెల, కాత్యాయని, శైలజ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి

### - తహసిల్దార్ కార్యాలయంలో వినతి

తమ్మపేట జూన్ 9 ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్ట్ త్వరగా పూర్తి చేయాలనీ,6 గ్యారంటీలు వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు నియోజకవర్గ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్బంగా బి ఆర్ యస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18నెలలు గడిచినప్పటికీ ఇంతవరకు ఆరు గ్యారెంటీల అమలు నోచుకోకపోగా, సామాన్య ప్రజలను కష్టాలకు గురి చేస్తుందని అన్నారు. సీతారామ ప్రాజెక్టును రాష్ట్ర ముఖ్యమంత్రి హంగు ఆర్భాటాలతో వచ్చి ప్రారంభించినప్పటికీ నేటికీ సీతారామ ప్రాజెక్టు నుండి జిల్లాలో ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందలేదు అని అన్నారు. ఇది చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వానికి నిదర్శనం.కావున జిల్లాకు సీతారామ ప్రాజెక్టు సాగునీరు అలాగే 6 గ్యారంటీలు అమలు అయ్యేంతవరకు జిల్లాలో మంత్రుల పర్యటనలను అడ్డుకుంటామని హెచ్చరించారు.ఇది చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వానికి మొదటి హెచ్చరిక. ఇలాగే ఈ ప్రభుత్వం మొండి వైఖరిని కొనసాగిస్తే జిల్లా రైతుల పక్షాన సామాన్య ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం, గాజుబోయిన యేసు బాబు, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, నాయకులు దారా యుగుందర్, రావుల శ్రీనివాసరావు, తుమ్మల లక్ష్మన్ రావు, అబ్దుల్ జిన్న, యార్లగడ్డ శ్రీనివాసరావు, సత్య, ప్రసాద్,వల్లెపు నాగేశ్వరావు, పాకనాటి శ్రీనివాసరావు, సత్యనారాయణ,మహేష్, పండు, సాయి, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే

దమ్మపేట జూన్ 9 ప్రభాతవార్త:



మండల పరిధిలోని ముష్టిబండ గ్రామంలో సోమవారం జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో అశ్వారావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గతంలో అమలులో ఉన్న ధరణి వ్యవస్థ వల్ల అనేకరకాల అన్యాయాలు భూ సమస్యలు ప్రజలు ఎదుర్కొన్నారు అని అన్నారు. భూముల రిజిస్ట్రేషన్లు హక్కుల నిర్ధారణ రికార్డుల నిర్వహణ వంటి కీలక అంశాల్లో స్పష్టత లేకపోవడంతో రైతులు భూస్వాములు ఇబ్బందులకు గురైజారని ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తరువాత భూభారతి అనే కొత్త పారదర్శకమైన ప్రజల మేలు కాంక్షించే చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈ చట్టం పైలట్ ప్రాజెక్టులుగా కొన్ని మండలాల్లో విజయవంతంగా అమలై ప్రజల మద్దతు పొంది ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయాలలో భూభారతి అవగాహన సదస్సులు నిర్వహిస్తుందని అన్నారు. ఈ సదస్సులలో ప్రజలకు కొత్త చట్టం ప్రయోజనాలు విధివిధానాలు వివరించబడతాయి గత చట్టం వల్ల నష్టపోయిన వారు అన్యాయానికి గురైన వారు తమ సమస్యలను దరఖాస్తుల రూపంలో పంచాయతీ కార్యాలయాల వద్ద సంబంధిత అధికారులకు ఇవ్వవచ్చు వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేకంగా రెవెన్యూ క్యాంపులు ఏర్పాటు చేయి అన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భగవాన్ రెడ్డి, ఆస్ఐ భిక్షమయ్య, సీనియర్ అసిసెంట్ వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రావు గంగాధరావు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త

## పేటను మున్సిపాలిటీగా అవకాశం కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే

అశ్వారావుపేట రూరల్ జూన్ 9 ప్రభాతవార్త



అశ్వారావుపేట ను నూతన మున్సిపాలిటీగా అవకాశం కల్పించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం మన మున్సిపాలిటీ మన అభివృద్ధి గురించి ప్రత్యేక అవగాహన సదస్సు లో ఆయన పాల్గొన్నారు. అశ్వారావుపేట పేరాయిగూడెం గుర్రాలచెరువు గ్రామ పంచాయతీలను కలిపి కొత్త మున్సిపాలిటీగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో అవగాహన సమావేశానికి ఎమ్మెల్యే జారే అధ్యక్షత వహించక ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు స్థానికులు మండలస్థాయి నాయకులు అఖిలపక్షాలు పాల్గొన్నారు. కొత్త మున్సిపాలిటీ అభివృద్ధిపై ముఖ్యమైన సలహాలు సూచనలు అనుభవజ్ఞుల నుంచి సేకరించారు. నూతన మున్సిపాలిటీ ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించనున్నట్టు ఎమ్మెల్యే వివరించారు. త్రాగునీటి సరఫరా రహదారులు విద్యుత్ వ్యవస్థ ఆరోగ్యం విద్యా సదుపాయాలతో పాటు అన్ని రంగాల అభివృద్ధిపై దృష్టి పెట్టనున్నామన్నారు. మున్సిపాలిటీ రూపంలో అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. నూతన మున్సిపాలిటీగా అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, తుమ్మల నాగేశ్వరరావుకి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల భాగస్వామ్యం వారి సహకారం వల్లే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు పట్టణ ప్రముఖులు , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమిత్రలకు శిక్షణ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 9 – ప్రభాతవార్త:



పాఠశాలలో పనిచేస్తున్న స్వచ్ఛ మిత్ర లకు జిల్లా స్థాయిలో జిల్లా విద్యా శిక్షణా కేంద్రం, జెడ్పీహెచ్ఎస్ ఆనందఖని నందు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. దీనిలో భాగంగా ప్రతి మండలం నుండి ఒక ఉపాధ్యాయుడు , ఇద్దరు స్వచ్ఛ మిత్ర లు హాజరయ్యారు. వీరు మండల స్థాయిలో మిగతా పాఠశాలల్లో గల స్వచ్ఛ మిత్ర లకు శిక్షణ కార్యక్రమం ఇవ్వవలసి ఉంటుంది. ఈ శిక్షణా కార్యక్రమంలో పాఠశాలలను ఏ విధంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలి, పాఠశాల ఆవరణలో మొక్కలను ఏ విధంగా సంరక్షించుకోవాలి అనే విషయాలపై శిక్షణ ఇవ్వడం జరిగినది. గౌరవ జిల్లా కలెక్టర్ గారు సూచించిన ప్రకారం ప్రతి పాఠశాల యొక్క స్వచ్ఛ మిత్ర లకు జిల్లా విద్యాధికారి లీ. వెంకటేశ్వర చారి గారు యూనిఫామ్ ను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ వి. సతీష్ కుమార్, జిల్లా కో ఆర్డినేటర్లు నాగ రాజశేఖర్. సైదులు, ఏపీవో శంకర్, డీఆర్పీ రాజేష్ పాల్గొన్నారు.

# నిబంధనలకు అనుగుణంగా ఇంటి నిర్మాణాలు ఉండాలి

- అప్లోడ్ చేస్తేనే డబ్బులు ఎకౌంట్లోకి
- ఎంపీడీవో సురేందర్, ఎంపీఓ రవీంద్ర, ఏఈ నాగేందర్

**కారేపల్లి జూన్ 9 ప్రభాతవార్త :**



నిబంధనలకు అనుగుణంగా ఇంటి నిర్మాణాలు ఉండాలని నిర్మాణపు పనులు అప్లోడ్ చేస్తేనే లబ్ధిదారుల అకౌంట్లోకి పైకం జమవుతాయని ఎంపీడీవో జి సురేందర్ ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ హౌసింగ్ ఏఈ నాగేందర్ లు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము సింగరేణి మండలం లోని అప్పాయిగూడెం లోని రైతు వేదిక లో సోమవారం ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. హౌసింగ్ ఏఈ నరేందర్ నిర్మాణాలపై పవర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన వారు వీలైనంత ఇంటి నిర్మించే స్థలాన్ని ముందు చదును చేసి సిద్ధంగా ఉంచాలని.. త్వరగా ఇంటి నిర్మాణం పనులు మొదలుపెట్టాలని సూచించారు. నిర్దేశిత కొలతల ప్రకారం ఇంటి నిర్మాణం చేయాలని.. ఏమైనా సందేహాలు ఉంటే హౌసింగ్ ఏఈని సంప్రదించాలని తెలిపారు. ఇంటి నిర్మాణం కోసంఏ విధంగా ఇల్లు నిర్మించుకోవాలి అనే విషయం తెలియజేస్తూ 400 చదరపు అడుగులకు తక్కువ కాకుండా 600 చదరపు అడుగులు మించకుండా ఇల్లు నిర్మాణం చేసుకోవాల్సిందిగా కోరారు. సిమెంట్ ఇటుక ఐరన్ రాడ్ మొదలైనవి ఎంత తెచ్చుకోవాలని ప్రతి ఒక్కటి వివరించారు. ముగ్గుపోసే ముందు తప్పనిసరిగా పంచాయతీ కార్యదర్శి తోటి సంబంధిత యాప్లో ఫోటోలు తీసి అప్లోడ్ చేసిన పిదపనే డబ్బులు పడటానికి వీలవుతుందని అన్నారు. ఇల్లు నిర్మాణం చేయుటకు ఏ మాత్రం డబ్బులు లేని ఎవరైనా ఉంటే మహిళా సమైక్య ద్వారా అర్హత గల ప్రతి ఒక్కరికీ బ్యాంకులోను ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా లబ్ధిదారులు అడిగిన ప్రశ్నలకు సమాధానం అధికారులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకటేశ్వర్లు ఏపీవో ఎఈ.పిఆర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం

- ఎంపీడీవో రవీందర్, ఎంపీఓ ప్రభాకర్ రెడ్డి

**కామేపల్లి, జూన్ 9 ప్రభాతవార్త:**



ప్రజా సమస్యల సత్వర పరి ష్కారానికి ప్రజావాణి కార్యక్ర మాన్ని ప్రతి సోమవారం నిర్వ హిస్తున్నట్లు ఎంపీడీవో జి.ర వీందర్, ఎంపీఓ పి.ప్రభాకర్ రెడ్డి, ఏవో బి.తారా దేవి,ఎం ఈఓ జి.వెంకట్,మండల పశు వైద్యాధికారి డాక్టర్ జి.నాగులు స్పష్టం చేశారు.కామేపల్లి తాసి ల్దార్ కార్యాలయంలో సోమ వారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వారు పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.అనంతరం వా రు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవా రం తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్య క్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు అందుబాటులో ఉండి సాధ్య మైనంతవరకు ప్రజల సమస్య లను పరిష్కరించేందుకు ప్రజా వాణి ఎంతగానో ఉపయోగప డుతుంది అన్నారు.ఈ కార్యక్ర మంలో ఐ సి డి ఎస్ కామేపల్లి సర్కిల్ సూపర్వైజర్ పారుపల్లి లక్ష్మి,ఆశ్రమ గిరిజన బాలిక ల పాఠశాల ప్రధానోపాధ్యాయు లు రమేష్, మిషన్ భగీరథ వర్క్ ఇన్స్పెక్టర్ అంజం రాజు, ట్రాన్స్కో నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వివేకు వెంకటస్వామికి బాబురావు శుభాకాంక్షలు

**కొణిజర్ల జూన్ 9 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర రెండో విడత క్యాబినెట్ విస్తరణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చెన్నూరు శాసనసభ్యులు గౌరవ డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి,వారి తనయుడు పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణకు సోమవారం హైదరాబాదులోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లో సీనియర్ జర్నలిస్ట్,మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మోటపోతుల బాబురావు పలువురు ప్రముఖులతో కలిసి వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.నూతన క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ వివేక్ వెంకటస్వామికిపుష్పగుచ్చం అందించి,దుస్సాల్వతో సత్కరించి వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఎంపీ వంశీకృష్ణకు పుష్పగుచ్చం అందించే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మరిన్ని ఉన్నతమైన పదవులను అధిరోహించాలని ఆయురారోగ్యాలు ఆ భగవంతుడు ప్రసాదించాలని నిండు నూరేళ్లు వర్ధిల్లాలని సుఖసంతోషాలతో ఉండాలని మరిన్ని ఉన్నతమైన శిఖరాలకు చేరుకోవాలని బాబురావు ఆకాంక్షించారు.వారితోపాటు పోస్టల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర నేత జూగుంట్ల శ్రీనివాసరావు రామాల సతీష్ ప్రభాకర్ రావు శివ సతీష్ తదితరులు ఉన్నారు.

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లులు

- అభివృద్ధి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలి
- తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

**కామేపల్లి, జూన్ 9 ప్రభాతవార్త:**





అర్హులైన వారందరికీ ప్రజా పాలన ప్రభుత్వం దశలవారీగా ఇందిరమ్మ ఇల్లులు, అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందజేసి ఆదుకుంటుందని తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ స భ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు.కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామంలో సోమవా రం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు.అ నంతరం గోపాల్ రెడ్డి మాట్లా డుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని కోరారు.అభివృద్ధి ప్రభు త్వానికి అండగా నిలిచి ఆశీర్వ దించాలని కోరారు.లబ్ధిదారు లు పనులను చేపట్టి త్వరితగ తిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర సింహారెడ్డి,మాజీ సర్పంచ్ రాం జీ నాయక్,గ్రామ కాంగ్రెస్ అధ్య క్షుడు గుగులోత్ గోపి,యువజ న కాంగ్రెస్ మండల నాయకు లు బోడ రాజేష్,బోడా రాంజీ, రాములు, లక్ష్మణ్,బానోత్ మత్రు నాయక్, సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బట్టు రాంజీ నాయక్, వీరన్న, ఆర్.ఎం.పి లేతాకుల మహబూబ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముచ్చర్ల గ్రామం లో కూడా ఇందిరమ్మ ఇ ళ్ల నిర్మాణ పనులకు గోపాల్ రెడ్డి శ్రీకారం చుట్టారు.ముచ్చర్లలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను గోపాల్ రెడ్డి పరిశీలించా రు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాదె రాంబాబు, కిసాన్ సెల్ మండల అధ్యక్షు లు వరికొల్లు సైదులు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్ల వేణు, మండల కాంగ్రెస్ నాయకులు దేవేండ్ల రామకృష్ణ, యువజన కాంగ్రెస్ ఇల్లందు నియోజకవర్గ ఉపాధ్యక్షులు మాలోత్ ప్రేమ్ కుమార్, గ్రామ శాఖ కార్యదర్శి అనురాధ,ఏఈ నాగేశ్వరరా వు, దాసరి శ్రీను, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

# అన్నారుగూడెంలో ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలు పంపిణి

**తల్లాడ, జూన్ 09, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో అధికారులు, ఇందిరమ్మ కమిటి సభ్యులు సోమవారం లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఇందిరమ్మ కమిటి ప్రతినిధులు గోవిందు శ్రీనివాసరావు, మారెళ్ళ మల్లిఖార్జునరావు, తుమ్మలపల్లి రమేష్, మాజీ ఎంపిటిసి తాళ్ళ జోసెఫ్, గోవిందు శ్రీనివాసరావు, పొన్నం కృష్ణయ్య, దుగ్గినేని వెంకటయ్య పాల్గొని గ్రామంలో సుమారు 40 మంది పేదలకు పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోవిందు సురేష్, గోగుల రాఘవ, గ్రామపెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

# హెల్ప్ డెస్క్‌ను సద్వినియోగం చేసుకోండి

**తల్లాడ, జూన్ 09, ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అయిపోయిన గ్రామ రెవెన్యూ సదస్సులకు సంబంధించిన రైతులు ఎవరైనా దరఖాస్తులు పెట్టుకోదలుచుకుంటే వారు తహశీల్దార్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్‌ను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ వి.సురేష్‌కుమార్ తెలిపారు. కొత్తగా జూనియర్ సహాయకులుగా వచ్చిన షేక్ అజిత్‌ను దరఖాస్తులు స్వీకరించుటకు నియమించినట్లు తెలిపారు. దరఖాస్తులు ఇచ్చిన వారికి రశీదు ఇవ్వనున్నట్లు తెలిపారు. మండలంలోని రైతులు, ప్రజలు ఎవరైనా దరఖాస్తు పెట్టుకోదలచుకుంటే అయిపోయిన గ్రామసభలకు కార్యాలయంలో ఉదయం గం. 10.30 నుంచి సాయంత్రం గం. 5.00 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు.

# లక్ష్మీపురం, పినపాక గ్రామాల్లో భూభారతి సదస్సులు

**తల్లాడ, జూన్ 09, ప్రభాతవార్త**

మండల పరిధిలోని పినపాక, లక్ష్మీపురం గ్రామాల్లో సోమవారం భూభారతి సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు పెద్ద సంఖ్యలో పోడుకు సంబంధించి తహశీల్దార్ వి. సురేష్‌కుమార్, ఇంఛార్జి డిటి స్టాలిన్‌లకు దరఖాస్తులు సమర్పించారు. పినపాకలో 149 దరఖాస్తులు, లక్ష్మీపురంలో 69 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి. సురేష్‌కుమార్, డిటి స్టాలిన్, గిర్దావర్లు ఎం. భాస్కర్, ఖాజా మెయినుద్దీన్, కోలా వెంకటేశ్వర్లు, షేక్ రహీమ్, చిట్టెమ్మ, మీర్జా జాన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి...

**- భూభారతి చట్టం ద్వారా 90 భూ సమస్యల పరిష్కారం...**

**- కాకర్లపల్లి సదస్సులో ఎమ్మెల్యే**

*సత్తుపల్లి జూన్ 9 ప్రభాతవార్త :*






రైతులు ఇబ్బందిపడుతున్న భూ సమస్యలు దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయోగాత్మకంగా భూభారతి చట్టం 2025 ను ప్రవేశ పెట్టడం జరిగిందని ఈ చట్టం ద్వారా 90 శాతం రైతులు భూ సమస్యల పరిష్కరించుకోవచ్చని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రైతులకు సూచించారు. సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామంలో సోమవారం రెవెన్యూ సదస్సును తాసిల్దారు పున్నం సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించగా కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద హాజరై పై విధంగా అన్నారు. గత 10 ఏళ్ల నుంచి ధరణి పోర్టల్ వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులను ఈ భూభారతి ద్వారా పరిష్కరించుకోవచ్చని ఆమె సూచించారు. ఈ చట్టం ద్వారా తాసిల్దార్ పరిధిలో కానిది ఆర్డీవో ద్వారా పరిష్కరించుకునే వీలుందని అదే ధరణి పోర్టల్ అయితే అవకాశం లేదని కోర్టు వరకు వెళ్లాల్సి వచ్చేదనిఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రైతులను కోరారు. సదస్సులో ఎక్కువగా( రిజర్వ్ ఫారెస్ట్) పోడు భూములు సంబంధించిన దరఖాస్తులు వస్తున్నాయని వీటి విషయం మన పరిధి కానందునఅటవీ శాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని గిరిజన రైతులకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానంద్ హామీ ఇచ్చారు. సదస్సుకు ముందుగా భూభారతి చట్టం యొక్క ఉపయోగాలు లాభాలు గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని తాసిల్దార్ పున్నం సత్యనారాయణ రైతులకు చదివి వినిపించారు. కాకర్లపల్లి రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి 315 దరఖాస్తులు వచ్చినట్లు తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఆర్ఐ హరి ప్రసాద్, రెవెన్యూ సిబ్బంది రైతులు హాజరయ్యారు.

# ఇందిరమ్మ పాలనలోనే అభివృద్ధి...

**- ఇల్లు శంకుస్థాపనలో ఎమ్మెల్యే**

*సత్తుపల్లి జూన్ 9 ప్రభాతవార్త :*





ఇందిరమ్మ పాలనలోని పేద ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీ లోని ఆరోవార్డు తోట వెంకటరావు వీధిలో సోమవారం మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి గణేష్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ళకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్ల నుంచి పేదవాడు గూడు కోసం ఎదురుచూస్తున్న కళ నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చుతున్నారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ప్రతి పేదవాడికి సొంత ఇల్లు నిర్మించాలని ఉద్దేశంతో నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం మంజూరు చేసిందని ఒక్కో ఇంటికి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం లబ్ధిదారునికి ఉచితంగా అందిస్తుందని ఆమె అన్నారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు ఇచ్చిన మెజర్మెంట్స్ ప్రకారం ప్రతి లబ్ధిదారుడు ఇల్లు నిర్మించుకోవాలని ఇట్టి నిబంధనలు ఉల్లంఘిస్తే వారికి ప్రభుత్వం ద్వారా అందించే డబ్బులు రాకుండా నిలుపుదల అవుతాయని ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి వీధిలో కాంగ్రెస్ జెండా ఎగరాలి ఎమ్మెల్యే ఏఐసీసీ పిలుపుమేరకు రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో భాగంగా పట్టణంలోని తోటవెంకట్రావు వీధిలో మాజీమున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజల రాణి గణేష్ ఆధ్వర్యంలో సోమవారం జై బాపు జై భీమ్ జై సంవేదాన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయ నందు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు హాజరై ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు ఎగరవేశారు. వచ్చే నెలలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని వార్డులలో విజయకేతనం ఎగరవేసే విధంగా ఇప్పటి నుంచే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడుగాది చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, ఎండి కమల్ పాషా, పింగళి శామ్యూల్, మందపాటి పద్మావతి జ్యోతి దూదిపాల్ల రాంబాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరైయ్యారు.

# బీ.ఎల్.ఓలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి**

*కొత్తగూడెం, జూన్ 9 - ప్రభాతవార్త:*




బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓ) గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఈ నెల 25వ తేదీ లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ.. 1200 లకు పైగా ఓటర్లు ఉన్న చోట కొత్తగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఇదివరకు 1500 వరకు ఓటర్లు ఉంటే ఒక పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశామని, ప్రస్తుతం 1200 లోపు ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు కొత్తగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలతో కూడిన ప్రతిపాదనల జాబితాను ఈ నెల 20వ తేదీ లోపు పంపించాలని కలెక్టర్లకు సూచించారు. అదేవిధంగా అవసరమైన చోట కొత్తగా బూత్ లెవెల్ అధికారులను నియమించాలని, వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా స్థానికులై ఉండాలని, ఒకవేళ అందుబాటులో లేని పక్షంలో అంగన్వాడీ కార్యకర్తలను నియమించవచ్చని తెలిపారు. ఎస్.ఎస్.ఆర్2026 ప్రక్రియ కోసం చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని, ఈ నెల 15 వ తేదీ లోపు తమకు వివరాలు సమర్పించాలని సీఈఓ సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, ఎన్నికల సూపరింటెంట్ రంగ ప్రసాద్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది నవీన్, తదితరులు పాల్గొన్నారు.




# కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద చర్యలను ఖండించాలి

*పెనుబల్లి, జూన్ 09, ప్రభాతవార్త :*





సిపిఎం పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో రెండోవ రోజు రాజకీయ శిక్షణ తరగతులు విజయవంతంగా ముగిశాయి. రెండవ రోజు మతం మతోన్మాదం క్లాస్ ను డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు గాలి వెంకటాద్రి బోధించారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, ఏజెండాలను ముందుకు తీసుకొస్తూ, ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని, మతాల పేరుతో ఏర్పాటు వాదాన్ని సృష్టిస్తున్నారని, దేవుడు పేరుతో బిజెపి తన ప్రచారాన్ని ముందుకు తీసుకుపోతుందని తదితర అంశాల పైన ఆయన మాట్లాడారు. పార్టీ నిర్మాణం ప్రజాసంఘాల పని పద్ధతులు అంశం పైన సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, సిపిఎం పెనుబల్లి మండలంలో విస్తృతంగా పెరగాలని, గ్రామ శాఖలో బలోపేతం చేసుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ కమిటీల ద్వారా పార్టీని బలోపేతం చేసేదానిలో భాగస్వాములు కావాలని, ప్రజా సంఘాల నిర్మాణాన్ని పని పద్ధతుల్ని నిర్మాణవ్యతంగా ముందుకు తీసుకుపోవాలని ఆయన పిలుపునిచ్చారు. కర్తవ్యాలు పార్టీ ముందున్న బాధ్యతలు. ఖమ్మం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్ రావు బోధించారు, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, సిపిఎం సత్తుపల్లి డివిజన్ కమిటీ సభ్యురాలు మిట్టపల్లి. నాగమణి, సిపిఎం పెనుబల్లి మండల కమిటీ సభ్యులు చిమట విశ్వనాథం, నల్లమల అరుణ ప్రతాప్, చలమాల నరసింహారావు,తడిక మల్ల చిరంజీవి, కంటే సత్యం, చిలక రామచంద్ర, గుడిమెట్ల బాబు, రాజినేని మంగమ్మ, బి.ప్రసాద్, తాండ్ర రాజేశ్వరరావు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# షిరిడి సాయిబాబా మందిర వార్షికోత్సవం వేడుక

**- వేలాదిగా తరలి వచ్చిన భక్తులు**

*సత్తుపల్లి జూన్ 9 ప్రభాతవార్త :*



సత్తుపల్లి పట్టణంలో జేవియర్ పార్క్ ఎదురుగా ఏం చేసి ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా సేవ మందిర్ 15వ వార్షికోత్సవం వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయం ఐదు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించటం జరిగింది. భక్తులు ఉదయం నుండి రాత్రి వరకు అధిక సంఖ్యలో హాజరైబాబా గారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమం 11 గంటలకు ప్రారంభించగ దాదాపు 2500 మంది భక్తులు హాజరై అన్న ప్రసాదం స్వీకరించినారు. చక్కటి అలంకరణలతో లైటింగ్ తో పచ్చని తోరణాలతో దేవాలయం అలంకరించగా రాత్రి 7 గంటలకు పల్లకి సేవ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ ప్రధాన కార్యదర్శి మొరిశెట్టి సాంబశివరావు అధ్యక్షులు గుడిమెట్ల గాంధీ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు కొనిజర్ల శ్రీనివాసరావు కార్యదర్శి దోసపాటి రాజా కోశాధికారి కిలారి



వెంకటేశ్వరరావు దొడ్డ శంకర్రావు మాజీ ఎంపీపీ దొడ్డ హైమావతి కిలారి లక్ష్మి కొత్తూరు ఉమామహేశ్వరరావు గుడిమెట్ల కిషోర్ పురాలా శెట్టి ప్రసాద్,పురుషోత్తం, కోటేశ్వరరావు వేపూరి సాంబ, నడిపెల్లి రామారావు ఎర్ర శంకరరావు గన్నెని రాజ్యలక్ష్మి అడపా సత్యసాయి ప్రసాద్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వం సేవలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి

**-ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి**

**-సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి చిత్రపటంకు పాలాభిషేకం**



**నేలకొండపల్లి, జూన్ 9 ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అందచేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. గతంలో దివ్యాంగులకు 80శాతం వైకల్యం ఉన్న దివ్యాంగులకు స్కూటీలు, బ్యాటరీ ట్రైసైకిళ్ళు, బ్యాటరీ వీల్‌చైర్‌లు, ఇతర పరకరాలు అందించే పరిస్థితి ఉండేది. కాగా, రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జీవో 89 ద్వారా 40శాతం వైకల్యం ఉన్న దివ్యాంగులకు కూడా అన్ని రకాల వాహనాలు, పరికరాలను ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ భారత తెలంగాణ దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం నేలకొండపల్లి నందు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్రపటంకు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు చేతుల మీదుగా పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఎల్లవేళ్ళలా అండగా ఉండి ఆదుకుంటుందని ఆయన చెప్పారు. దివ్యాంగులు ఆర్ధికంగా బలపడే విధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆయన అన్నారు. దివ్యాంగుల ఆత్మగౌరవం భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయించే బాధ్యత తనదేనని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడి జేపిసి చైర్మన్ పివి చలమయ్య, మండల కాంగ్రేస్ నాయకులు బచ్చలకూరి నాగరాజు, కుక్కల హనుమంతరావు, గండు జానయ్య, దివ్యాంగుల సంఘం నాయకులు గడిపూడి భాస్కరరావు, కొరివి వీరన్న, బాలయ్య, లక్ష్మీ, పుల్లయ్య, బ్రహ్మం, రమణాచారీ తదితరులు పాల్గొన్నారు.




## వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి, రైతుల సంక్షేమమే ధ్యేయం

**-ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి**

**నేలకొండపల్లి, జూన్ 9 ప్రభాతవార్త:**



నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి, రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సంభందించి వ్యవసాయ అధికారులతో రైతులు సంప్రదించి నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకుని పంటలను సాగు చేయాలని ఆయన చెప్పారు. సోమవారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు వ్యవసాయ మార్కెట్ పాలకమండలి సమావేశం చైర్మన్ వెన్నపూసల సీతారాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటి స్పెషల్ గ్రేడ్ కార్యదర్శి ఏ.పంతులు నాయక్ గత సమావేశ తీర్మానాలను, గత మూడు నెలల ఆదాయ, వ్యయాలను చదివి వినిపించారు. ఈ సమావేశంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటి పాలకవర్గం సభ్యులు మీసా నాగేశ్వరరావు, చిట్టూరి అచ్చయ్య, భానోత్ బొంగా నాయక్, చాట్ల సత్యనారాయణ, తిప్పని సరోజిని, భానోత్ సైదానాయక్, బోనగిరి సాయిరాజేష్, సూరేపల్లి రవి, నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య, రాజేశ్వరపురం పిఏసిఎస్ అధ్యక్షుడు తన్నీరు కృష్ణమూర్తి, వ్యవసాయ మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపం బోనాలు

**- బిఆర్ఎస్ మండల నాయకులకు కొప్పుల ఉపేందర్ రెడ్డి**

**తిరుమలాయపాలెం, జూన్ 09(ప్రభాతవార్త):**
గంగమ్మ తల్లి బోనాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపమని కొప్పుల ఉపేందర్ రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని రాజారం గ్రామంలో సోమవారం గంగమ్మ తల్లి బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతిరూపమని, ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రంగాపురం బాలకృష్ణ, బసవ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రతి ఇంటి నుంచి బోనాన్ని ఎత్తుకొని మహిళలు ఆలయానికి బయల్దేరారు. అనంతరం గంగమ్మ తల్లికి నైవేద్యాన్ని సమర్పించుకున్నారు.



## రాజ్నార టౌన్‌లో భూ భారతీ చట్టం అవగాహన సదస్సు

**- పాల్గొన్న మండల రేవేన్యూ అధికారులు, గ్రామ ప్రజలు**

**తిరుమలాయపాలెం, జూన్ 09(ప్రభాతవార్త):**
తిరుమలాయపాలెం: మండల పరిధిలోని రాజ్నార గ్రామంలో మండల రేవేన్యు శాఖ అధికారుల ఆధ్వర్యంలో భూ భారతీ చట్టం గురించి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల రేవేన్యు డిప్యూటీ తహాశీల్దార్ జి. సుధీర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్షణ్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహాశీల్దార్ జి. సుధీర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో సదస్సును నిర్వహించి, స్థానిక ప్రజల రేవేన్యు సమస్యల్ని దరఖాస్తు ద్వారా తిసుకోవడం జరిగిందని, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటిని క్షేత్రస్థాయిలో విచారణ చేసి పరిష్కరించడం జరుగుతుందని, రాజ్నార రేవేన్యు పరిధిలో దరఖాస్తులను ప్రజల నుంచి నేరుగా స్వీకరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మందుల రాజీవ్, కాందాల చంద్రారెడ్డి, సామ మసిరెడ్డి, మద్ది మోహనరెడ్డి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయండి

**-ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి**

**నేలకొండపల్లి, జూన్ 9 ప్రభాతవార్త:**



ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను లబ్దిదారులు వేగవంతంగా పూర్తి చేయాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. సోమవారం కొరట్లగూడెం గ్రామంలో నిరుపేద లబ్దిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలను ఆయన పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో బోదులబండ పిఏసిఎస్ వైస్‌చైర్మన్, మండల సీనియర్ కాంగ్రేస్ నాయకుడు కొత్తపల్లి సుబ్బారావు, కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, రాష్ట్ర యువజన కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, కొరట్లగూడెం గ్రామ మాజీ సర్పంచ్‌లు బచ్చలకూరి మైసయ్య, బచ్చలకూరి జ్యోతి, కాంగ్రేస్ నాయకులు మార్తి వెంకటరామయ్య, మార్తి కోటి, సావిత్రి, బాజీ శ్రీనివాస్, కణతాల లీలావతి, కొరట్లగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి, ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులు పాల్గొన్నారు.

## అమరజీవి కమలమ్మ ఆశయాల సాధన కోసం ఉద్యమించాలి

**- మండల సిపియం కార్యదర్శి కెవి రామిరెడ్డి పిలుపు**

**నేలకొండపల్లి, జూన్ 9 ప్రభాతవార్త:**
అమరజీవి కమలమ్మ ఆశయాల సాధన కోసం కార్యకర్తలు ఉద్యమించాలని నేలకొండపల్లి మండల సిపియం కార్యదర్శి కెవి రామిరెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం ముఠాపురం గ్రామం నందు సిపియం నాయకురాలు అమరజీవి గుగులోత్ కమలమ్మ సంస్మరణ సభ సిపియం పార్టీ జోన్ కమిటి బాధ్యులు పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. తొలుత అమరజీవి గుగులోత్ కమలమ్మ చిత్రపటం వద్ద సిపియం నాయకులు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపియం నాయకులు ఏటుకూరి రామారావు, ఏలూరి రంగారావు, బెల్లం లక్ష్మీ, ఇంటూరి అశోక్, గుగులోత్ వీరు, రామచంద్రు, కోదండం, తాళ్ళూరి శ్రీను, జ్యోతి తదితరులు పాల్గొనిఘనంగా నివాళులు అర్పించారు.



## ప్రజలు ఆందోళన చెందొద్దు

**- జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్**



**కొత్తగూడెం, జూన్ 9 - ప్రభాతవార్త:**
ప్రభుత్వ ఆదేశాల మేరకు వచ్చే మూడు నెలలకు సంబంధించిన రేషన్ కోటాను ఈ నెల 30వ తేదీ వరకు ఒకేసారి పంపిణీ చేయడం జరుగుతుందని, లబ్దిదారులు ఎలాంటి ఆందోళనకు గురి కావొద్దని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన బియ్యాన్ని చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ కార్డు లబ్దిదారులు ఒకేసారి పొందవచ్చని అన్నారు., రేషన్ కార్డులు కలిగిన వారు ఎలాంటి ఆందోళన చెందవద్దని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# పేద మహిళల భాగస్వామ్యంతో మహిళా సంఘాల ఏర్పాటు

**రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క**

**నవంబర్ నాటికి మహిళా శక్తి భవనాల నిర్మాణం పూర్తి చేయాలి**

**పెట్రోల్ పంప్ ఏర్పాటు అనువైన స్థలాలను వెంటనే ఎంపిక చేయాలి**

**సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన భూములను 10 రోజుల్లో గుర్తించాలి**

**జూన్ 12న పండగ వాతావరణం లో పాఠశాలల పున ప్రారంభం చేయాలి**

**బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి సీతక్క**



ఖమ్మం, జూన్ 09, ప్రభాతవార్త

పేద మహిళలను భాగస్వామ్యం చేస్తూ నూతన మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ !! గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రివర్యులు దనసరి అనసూయ (సీతక్క) అన్నారు.సోమవారం హైదరాబాద్ నుంచి మంత్రి, సిఎస్ కే. రామ కృష్ణారావుతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ..ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి, ఖమ్మం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు ఈ సందర్భంగా ..మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ.. మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాల్లో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అన్నారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే బెనిఫిట్స్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర రుణాల కోసం మహిళలు పోయే దుస్థితి రాకుండా, జిల్లాలో పూర్తి స్థాయిలో నూతన మహిళా సంఘాలను తయారు చేసి మహిళలను గ్రూపు లలో జాయిన్ చేయాలని అన్నారు.మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి 10 రోజుల్లో గుర్తించాలని అన్నారు.సమీక్షలో ..సీఎస్ కె. రామ కృష్ణారావు మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో బడి బాట కార్యక్రమం నడుస్తుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభంలో తీసుకోవాల్సి న చర్యలు సంపూర్ణంగా చేపట్టాలని అన్నారు. విద్యార్థుల మీద, ఉపాధ్యాయుల జీతాలు పట్ల, పాఠశాలల మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, సంపూర్ణంగా వినియోగం లోకి రావాలని అన్నారు. 100 శాతం పిల్లలు బడులలో ఎన్ రొల్మెంట్ కల్గి ఉండాలని అన్నారు. బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. వేసవి సెలవులలో జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు లక్షా 12 వేల ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు నూతన బోధన పద్ధతుల పై శిక్షణ అందించామని అన్నారు. 10వ తరగతి పూర్తిగా సాధించిన విద్యార్థులు తప్పనిసరిగా పై చదువులు చదివేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలని సీఎస్ సూచించారు. పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పిల్లలకు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బడి బాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, ఏఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక విద్య, డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ పెంచాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశంలో నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన రోల్మెంట్ గురించి చర్చించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల పైగా విద్యార్థులు చదువుతున్నారని, పిల్లలు ఏం నేర్చుకుంటున్నారు బడులలో అనే అంశం పట్ల మనం మరింత మెరుగ్గుపర్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, దీని పై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి రెగ్యులర్ గా తనిఖీలు చేయాలని సీఎస్ ఆదేశించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను రూపొందించాలని పెట్టుకున్న లక్ష్యం నెరవేరాలంటే మహిళలను భాగస్వామ్యం చేయడం చాలా కీలకమని సీఎస్ పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వాణిజ్య వ్యాపార యూనిట్ల మహిళలచే గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టిన మహిళలందరికి కుట్టు కూలీ 75 రూపాయల ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలని అన్నారు. 110 కోట్ల రూపాయలతో 22 నూతన జిల్లాలో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తుందని, వీటిలో ప్రభుత్వం 19 కోట్ల రూపాయల విడుదల చేసిందని, కలెక్టర్లు స్థానిక పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించి పనులు వేగవంతం చేయాలని, నవంబర్ 19 నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం పూర్తి కావాలని అన్నారు.నారాయణపేట జిల్లాలో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ ఏర్పాటు చేశామని , అదే విధంగా అన్ని జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ అనుకూలంగా ఉన్న 6 నుంచి 10 గుంటల భూమి గుర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన కలెక్టర్**

ఖమ్మం, జూన్ 09, ప్రభాతవార్త

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి అర్జీలను స్వీకరించారు.ఖమ్మం కాల్వ ఒడ్డులోని హిందూ స్మశాన వాటిక నిర్వహణ కమిటీ ఖమ్మం మున్నేరు నదిపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణంలో తమకు చెందిన 14 షాపులను తొలగించారని, వీటి ద్వారా వచ్చే ఆదాయంతో మధ్యాహ్న భోజనం, ఐ బ్యాంక్ వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని, దయచేసి ఇట్టి సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డీవో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన పగడం దేవకర్మ తాము కరోనా సమయం నుంచి స్వీపర్ గా పని చేస్తున్నానని, తనను నేడు విధుల నుంచి తొలగించారని, ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు



చేసుకోగా, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కోణిజెర్ల మండలం కంకణాల నవ్య తాను ఎస్సి మాదిగ కులానికి చెందినానని,ఇటీవల 10వ తరగతి ఉత్తీర్ణత సాధించానని, గురుకుల పాఠశాలలో ఇంటర్ చదివేందుకు ప్రవేశ పరీక్ష లో ఏ+ గ్రేడ్ వచ్చిందని తనకు హైదరాబాద్ లో సీట్ వచ్చిందని, ఖమ్మం జిల్లాలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారికి రాస్తూ సీటు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.చింతకాని మండలం నరసింహాపురం గ్రామానికి చెందిన ఎల్.సుగుణ తన భర్త ఎల్. ముత్తయ్య 2010లో మరణించారని, గతంలో తమకు ఆపద్భాందు పథకం మంజూరు అయిందని, దానిని వర్తింప చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డీ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణిలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏఓ అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

ఖమ్మం జిల్లా : ఏన్కూర్, కల్లూరు రూరల్
భద్రాద్రి కొత్తగూడెం : పాల్వంచ, టేకులపల్లి,
ఇల్లందు రూరల్, అశ్వాపురం

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364